ప్రజాశక్తి

మంగళవారం 28 అక్టోబర్ 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

తరముకొస్తున్న మొంథా

- గుంటూరు, పల్నాడు జిల్లాలను ముంచెత్తనున్న వాన
- నేడు భారీ వర్షపాతం నమోదుకు అవకాశం
- రెండు జిల్లాల్లోనూ విద్యాసంస్థలకు కొనసాగుతున్న సెలవులు



ప్రత్తిపాడులో పునరావాస కేంద్రం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

మొంథా తుపాను ప్రభావంతో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఒక మోస్తరుగా వర్షం కురిసింది. తుపాను హెచ్చరికలు, వర్షం తాకిడితో గుంటూరుతో సహా ప్రధాన పట్టణాల్లో జనసంచారం తగ్గింది. వర్షంపై అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నారు. తుపాను తీవ్రత పెరుగుతుండటంతో నిజాంపట్నం ఓడరేవులో 3వ నంబరు ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. జిల్లాలో వర్షం తీవ్రత పెరుగుతుంది. గాలులు పెరిగాయి. చలి తీవ్రత పెరింది. తుపాను తీవ్ర తుపానుగా మారి మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికతో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో విద్యాసంస్థలకు మంగళవారమూ సెలవు కొనసాగుతోంది. మంగళగిరి కొత్తపేట, కొలకలూరు బకింగ్ హాం కాలువ వద్ద, ఆత్మకూరు వద్ద కొంత మంది నివాసాలున్నారని వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. పూరి గుడిసెలు, తాత్కాలిక గుడారాలు, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవరు ఉండొద్దని అధికారులు ఆయా ప్రాంతాల్లో ప్రజలను ఖాళీ చేయించి పునరావస కేంద్రాలకు తరలిస్తున్నారు. వర్షంతో చిరు వ్యాపారులకు విక్రయాలు తగ్గి నష్టపోయారు. తుపాను మూడ్రోజులు ఉంటుందన్న సమాచారంతో సోమవారం ఉదయం ప్రజలు పెద్దఎత్తున మార్కెట్‌లకు వచ్చి కూరగాయలు, నిత్యావసర వస్తువులు కొనుగోలు చేశారు.



వల్లాభాపురంలో పరిశీలనలో భాగంగా అధికారులతో మాట్లాడుతున్న గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టర్ సుడిగాలి పర్యటన

జిల్లాలోని పలు ప్రాంతాల్లో సోమవారం కలెక్టర్ తమీమ్ అన్సారియా సుడిగాలి పర్యటన చేశారు. తుపాను ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాలను పరిశీలించారు. మంగళవారం వర్షం, గాలి తీవ్రత పెరిగితే ప్రజలు బయటకు రావొద్దని హెచ్చరించారు. ప్రమాదం జరిగే అవకాశాలుంటే వెంటనే ప్రజలను పునరావాసాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. పర్యటన అనంతరం అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల దృష్ట్యా ఆవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పునరావాస కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తుపాను తీవ్రత మంగళవారం ఉదయం నుంచి ఎక్కువ కానుందని, ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావొద్దని, మూడ్రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. గాలి వేగం ఎక్కువగా ఉంటుందని, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు చెట్ల కింద, నీటి వనరులు వద్ద, బహిరంగ ప్రదేశాల్లో ఉండవద్దని సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 0863 2234014 ఏర్పాటుతోపాటు డివిజన్, మండల స్థాయిలోనూ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు, క్షేత్ర స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో ఉండి పర్యవేక్షించాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం, పశువుల ప్రాణ నష్టం జరగనివ్వొద్దని ఆదేశించారు. ప్రభుత్వ యంత్రాంగానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. మంగళ, బుధవారాల్లో కురిసే వర్షం వల్ల గుంటూరులో ముంపు సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్న నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. వర్షం నీరు నేరుగా డ్రెయిన్లలోకే వెళ్లాలని లేకుంటే లోతట్టు ప్రాంతాలు ముంపునకు గుర్తయ్యే ప్రమాదం ఉందని అన్నారు. సోమవారం నందివెలుగు రోడ్‌లోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి ఫ్లై ఓవర్ వరకు 7 జేసీబిల ద్వారా ఆక్రమణల తొలగింపు చేపట్టారు.

నష్టం లేకుండా జాగ్రత్తలు : పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మొంథా తుపాను ప్రభావం తీవ్ర స్థాయిలో ఉంటుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. జిల్లా అధికారులు,

2లో

కిక్కిరిసిన రైతు బజార్లు

ప్రజాశక్తి - తెనాలి



తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతు బజార్లలో రద్దీ పెరిగింది. మూడ్రోజులపాటు ఇంటి నుంచి బయటకు వచ్చే పరిస్థితులు కూడా ఉండవనే భావనతో నిత్యావసరాల కొనుగోళ్లకు క్యూ కట్టారు. ముఖ్యంగా కూరగాయల కొనుగోలుకు రైతు బజార్లలో కిక్కిరిశారు. సోమవారం ఉదయం రత్నా టాకీస్ కూడలిలోని గాంధీ ఇర్విన్ పార్క్ రైతు బజారులో విపరీతమైన రద్దీ కనిపించింది. ఉదయం 11 గంటలకే కూరగాయలు అయిపోయాయని వ్యాపారులు చెప్పారు.

విశాఖ మార్గంలో రైళ్లు రద్దు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

తుపాను ప్రభావంతో పలు రైళ్లను అధికారులు రద్దు చేశారు. జన్మభూమి, గుంటూరు-నరసాపూర్, విశాఖ, ఫలక్‌నామా, గుంటూరు-రాయగడ, తిరుపతి-పూర్తి రైళ్లను మంగళవారం నడపబోమని దక్షణ మధ్య రైల్వే ప్రకటించింది. దీంతో ఇప్పటికే రిజర్వేషన్లు చేసుకున్న వారు ఇబ్బందులు పడుతున్నారు. తుపానుతో ప్రయాణాలను రద్దు చేసుకుంటున్నారు.



బాలుడ్ని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న డిఎస్‌పి అబ్దుల్ అజీజ్

బంధువుల బిడ్డనే కిడ్నాప్ చేసి..

గంటల వ్యవధిలోనే మహిళను అదుపులోకి తీసుకుని బిడ్డను అప్పగించిన పోలీసులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పాత గుంటూరు పోలీసు స్టేషన్ పరిధిలో మూడేళ్ల బాలుడి కిడ్నాప్ ఉదంతంపై పోలీసులు స్పందించి కొద్ది గంటలకే బాలుడ్ని కనుగొన్నారు. ఈ మేరకు వివరాలను పాతగుంటూరు పోలీస్‌స్టేషన్‌లో డిఎస్‌పి అబ్దుల్ అజీజ్ సోమవారం వెల్లడించారు. ఆర్‌టిసి కాలనీ చెందిన షేక్.షఫిఉల్లా తమ మూడేళ్ల కుమారుడు కన్పించడం లేదని ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే సిఐ వెంకట

2లో

కెఎల్ రావు కాలనీ పేదల ఇళ్లకు నోటీసులు

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని కెఎల్ రావు కాలనీ వాసులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇటీవల రెవెన్యూ అధికారులు లోటస్ ఫుడ్ సిటీ సమీపం నుండి నివాసం ఉన్న ఇళ్లకు నోటీసులు అందజేశారు. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం నేపథ్యంలో ఈ నోటీసులు రావడం స్థానికంగా కలకలం రేపంది. 40 ఏళ్ల క్రితం సిపిఎం ఈ ప్రాంతంలో పేదలకు ఇల్లు వేయించింది. రెక్కాడితే గాని డొక్కాడని వందల కుటుంబాలు ఇళ్లేసుకున్నాయి. ఇక్కడ నివసిస్తున్న ఎక్కువమంది విజయవాడ నగరంలో ముఠా కార్మికులుగా జీవనం సాగించేవారే. అయితే వీరిని ఖాళీ చేయించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. రోడ్డు విస్తరణ పేరుతో ఇళ్లను ఖాళీ చేయాలంటూ సిఆర్‌డిఎ అధికారులు వత్తిడి చేస్తున్నారంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతమందికి నోటీసులిచ్చి, కొంతమందికి నోటిమాట ద్వారా ఖాళీ చేయాలని చెబుతున్నారని వాపోతున్నారు. కనీసం ప్రత్యామ్నాయమైనా చూపకుండా ఈ దారుణమేమిటని ఆగ్రహానికి గురవుతున్నారు. స్థానిక టిడిపి నాయకులకు చెప్పినా వారు స్పందించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే మంత్రి లోకేష్‌కు విన్నవించేందుకు పలువురు మహిళలు కరకట్ట వద్దకు సోమవారం వెళ్లగా అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. తమ సమస్యపై మంత్రి లోకేష్ స్పందించాలని బాధితులు కోరుతున్నారు.



ఏషియన్ యూత్ గేమ్స్‌లో భాగంగా భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి జట్టు విజయంలో కీలక పాత్రపోషించిన గద్దె హరీష్‌ను నరసరావుపేటలోని వశిష్ట కాలేజీ, నరసరావుపేట మండలం కేసానుపల్లిలోని ఎంఎఎం కాలేజీ యాజమాన్యం సోమవారం సత్కరించాయి.

4 లో

నిబంధనలు మీరిన వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో రోడ్డు భద్రత నియమాలు పాటించకుండా, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారులకు అవగాహన కల్పించేందుకు పోలీసులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 805 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. వీటిలో గుంటూరు నగరానికి చెందినవి 313 వాహనాలు ఉన్నాయన్నారు. సోమవారం గుంటూరులోని పోలీస్ పరేడ్ మైదానంలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. వాహనదారులకు, వారు తల్లిదండ్రులకు రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనల గురించి పలు ఆదేశాలు, సూచనలు,

2లో



వాహనాలను పరిశీలిస్తున్న గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్



భారీ వాహనాలు రావడానికి వీల్లేదు

ఎమ్మెల్యే గళ్లా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పలు భారీ వాహనాల వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, వీటికి అను మతులు ఎవరూ ఇస్తున్నారని ఆర్టీఓ అధికారులు, ట్రాఫిక్ పోలీసుల పై ఎమ్మెల్యే గళ్ళా మాధవి సోమవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ వాహనాల వలన గోతులు ఏర్పడి, ప్రజలు ప్రమాదబారిన పడుతున్నారని ఆమె తెలిపారు. ఈమేరకు ఆయా శాఖల అధికారులతో మాట్లాడారు. నియోజకవర్గంలో ఏర్పడిన గుంతలను ఎప్పటికప్పుడు పూడ్చాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గుంటూరు జీ.టి. రోడ్ అభివద్ధికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, గుంతల వలన ప్రజలు పడుతున్నారని, ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు.

మత్స్యకారుల కాలనీలో వైసిపి పర్యటన

ప్రజాశక్తి - తుళ్లూరు

తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో మండలంలోని రాయపూడి మత్స్యకారుల కాలనీలో సోమవారం వైసిపి నాయకులు పర్యటించారు. వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త డైమండ్ బాబు కాలనీ వాసుల యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. తుపాను దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వైసిపి నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మైనేని నాగమల్లేశ్వరరావు,జానీ భాషా, చుండు వెంకటరెడ్డి, కొప్పుల శేషగిరిరావు, బెజ్జం రాంబాబు, పుట్టా నాగరాజు, పసుపులేటి అనిల్, రఫీ తదితరులు పాల్గన్నారు.

అనధికార నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవాలి

ప్రజాశక్తి తెనాలి

పట్టణంలో అనధికార కట్టడాలను, అనధికార లేఔట్లలో కొనుగోలు చేసిన ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని కమిష నర్ జె రామప్పలనాయుడు సోమవారం చెప్పారు. ఈనెల 21, 22 తేదీలలో పట్టణంలో నిర్మాణాలను ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ కంట్రీ ప్లానింగ్ ఆదేశాల మేరకు 16 బృందాలు పరిశీలించాయని, నివేదికను ఉన్నతాధికారులకు పంపించామని చెప్పారు. అయితే 31 ఆగస్ట్ 2025 లోపు నిర్మించిన అధికార భవనాల క్రమబద్ధీకరణకు జనవరి 23, 2026 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు.ఈ అవకా శాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

వరి రైతులకు తుపాను హెచ్చరికలు

ప్రజాశక్తి - చేబ్రోలు

తుపాను నేపథ్యంలో మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిని వరి రైతులకు సూచనలు చేశారు. రైతులు వరి పంట నష్టాన్ని నివారించడానికి తక్షణమే తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంట కోతకు సిద్ధంగా ఉంటే వర్షాలకు ముందే వీలైనంత త్వరగా కోత కోసి ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. వరి కుప్పలపై ఉప్పు చల్లి, పాలిథిన్ కవర్లతో కప్పి ఉంచాలనీ, ఇది ధాన్యం రంగు మారకుండా, తాలు గింజలు రాకుండా కాపాడుతుందని తెలిపారు. పొలాల్లో అధికంగా నీరు నిలవకుండా మురుగు కాలువలను శుభ్రం చేసి, నీటిని బయటకు పంపే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పొలాల్లో వరద నీరు నిలిచి ఉంటే పంట మొలకెత్తే అవకాశం ఉన్నందున నీటిని బయటకు పంపాలని గాలికి పడిపోయిన పంటను వీలైనంత త్వరగా దుబ్బులను పైకి లేపి కట్టలుగా కట్టాలన్నారు. పునరుత్తేజానికి పొలంలో నీటిని తీసివేసిన తర్వాత, నారు నిలబడినట్లయితే, కొత్త ఆకు రావడానికి 5 సెంట్ల నారుమడికి కిలో యూరియా, కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్ చల్లానని చెప్పారు. వరదల కారణంగా తెగుళ్లు వచ్చే అవకాశం ఉందనీ, పంటను పరిశీలించి నీరు పూర్తిగా తగ్గాక లీటరు నీటికి గ్రాము కార్బెండజిమ్ లేదా 2 గ్రాముల కార్బెండజిమ్ మాంకోజెబ్ మిశ్రమాన్ని పిచికారీ చేయాలని చెప్పారు. పాలు పోసుకునే దశలో పంట దెబ్బతింటే, గింజ రంగు మార కుండా, బరువు తగ్గకుండా లీటరు నీటికి గ్రాము కార్బెండ జిమ్ లేదా 2 గ్రాముల కార్బెండజిమ్, మాంకోజెబ్ లేదా 1 మి.లీ ప్రొపికొనజోల్ పిచికారీ చేయాలని తెలిపారు.

నష్టం లేకుండా జాగ్రత్తలు : పల్నాడు కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

ఆర్‌డిఒలు, మండల స్థాయి అధికారులతో సమీక్షించిన కలెక్టర్ ఆట్లాడుతూ ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శిధిలావస్థలో ఉన్న భవనాలు, ఇళ్లల్లోని వ్యక్తులను, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాల్లో అవసరమైన అన్ని చర్యలు చేపట్టే విషయంలో ఆర్డీఓ పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని, మౌలిక వసతులు, తాగునీరు, ఆహార సరఫరా, విద్యుత్, వైద్య సేవలు అందించాలని చెప్పారు. ప్రమాదకర స్థాయిలో వాగులు, వంకలు పొంగే ప్రాంతాల వైపు ప్రజలు వెళ్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలనన్నారు. వైద్య ఆరోగ్య శాఖాధికారులు, సిబ్బంది 24 గంటలు వైద్య సేవలు అందించాలన్నారు. తుపాను తీవ్రత తగ్గేవరకు అధికారులు, సిబ్బందికి సెలవులు రద్దు చేశామని, రెవెన్యూ, పోలీస్, ఫైర్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ సిబ్బంది కూలిన చెట్లను తొలగించడానికి ట్రీ కట్టర్లు డీజిల్ నిల్వలు సిద్ధం చేసుకుని, తక్షణ స్పందనకు సిద్ధంగా ఉండాలన్నారు. రైతులు పొలాల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలని, అత్యవసర మందులు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. వర్షాల తర్వాత పారిశుధ్యం సవాలుగా మారుతుందని, వ్యాధులు ప్రబలకుండా చూడటానికి సిబ్బందిని సంసిద్ధం చేయాలని కోరారు. 24/7 కంట్రోల్ రూమ్ పని చేస్తుందని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని, అధికారుల సూచనలను తప్పక పాటించాలని కోరారు. లోతట్టు



ఆత్మకూరులో

ప్రాంతాల్లో ప్రసవ సమయానికి దగ్గరగా ఉన్న గర్భిణులను దగ్గరలోని పిహెచ్‌సిలకు తరలించాలని, గర్భిణులు, వికలాంగులు, పిల్లలు, వృద్ధులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాల వీల్లేకుండా ఆ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

నిబంధనలు మీరిన వాహనాలు స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరికలు చేశారు. నిబంధనలు ఉల్లఘించడం వల్ల నిత్యం ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రెండ్రోజులపాటు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వాహన డ్రైవ్ నిర్వహించి, మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, లైసెన్సు, ఇన్సూరెన్స్, హెల్మెట్, నంబర్ ప్లేట్ మొదలగునవి లేకుండా నడిపే వాహనాలు స్వాధీన పరచుకుని, వారందరికీ కౌన్సెలింగ్ ఇవ్వడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. అందరూ రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ఉండాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 805 వాహనాలను స్వాధీనం చేసుకుంటే వీటిల్లో మైనర్ డ్రైవింగ్ - 141, ర్యాష్ డ్రైవింగ్/బైక్ రేసింగ్ - 98, ట్రిపుల్ రైడింగ్ - 218, నంబర్ ప్లేట్ లేనివి - 115, హెల్మెట్, లైసెన్స్, సరైన పత్రాలు లేనివి - 230 ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో డిఎస్‌పిలు శ్రీనివాసరావు, అరవింద్, అబ్దుల్ అజీజ్, ఎస్‌బి సిఐ ఎ.శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐ అశోక్, సింగయ్య, కొత్తపేట సిఐ వీరయ్య చౌదరి, లాలాపేట సిఐ శివప్రసాద్, నగరంపాలెం సిఐ కిషోర్ కుమార్, ఆర్‌ఐలు సురేష్, శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు.

బంధువుల బిడ్డనే కిడ్నాప్ చేసి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రసాద్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. ఫిర్యాదుదారైన షాఫిఉల్లా వదిన (మేనత్త కూతురు) పటాన్ షకీలా తన కుటుంబ సమస్యల వల్ల గతవారం నుండి షఫిఉల్లా నాన్న ఇంట్లో ఉంటోంది. అయితే తనకున్న అప్పుల నుండి బయటపడటానికి బాబుని కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేద్దామనే దురుద్దేశంతో బాబుని తీసుకెళ్లి చెన్నయ్‌లోని తన సోదరుడైన సాహేబుల్లాకు ఫోన్ చేసి రూ.6 లక్షలు డిమాండ్ చేసింది. డబ్బివ్వకుంటే చంపేస్తానని బెదిరించగా వెంటనే అతను ఆ విషయాన్ని బాలుడి తండ్రి షఫీఉల్లాకు చెప్పాడు. దీంతో షఫిఉల్లా వెంటనే పాత గుంటూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి షకీలాను అదుపులోకి తీసుకున్నారు. బాబుని తల్లిదండ్రులకు అప్పగించారు. షకీలాను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. పాత గుంటూరు సిఐ వెంకట ప్రసాద్, ఎస్ఐ ప్రసాద్, సిబ్బందిని ఎస్పీ వకుల్ జిందాల్, డిఎస్‌పి అజీజ్ అభినందించారు.



మీడియా సమావేశం లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఎమ్మెల్యే రామాంజనేయులు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మొంథా తుపాను తీవ్రస్థాయిలో ఉంటుందనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రత్తిపాడు శాసనసభ్యులు బి. రామాంజనేయులు తెలిపారు. సోమవారం ప్రత్తిపాడు నియోజకవర్గం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 27,28,29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు తీవ్ర గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన నేపథ్యంలో ఎక్కడ ఎటువంటి ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సూచించారు. విద్యుత్, తాగునీరు టెలికం, రవాణా సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. శిథిల భవనాలు, చెట్ల కింద నిలబడకుండ ఉండాలని సూచించారు.

ప్రత్తిపాడులో పునరావాస కేంద్రాలు

తుపాను సహాయక చర్యలలో భాగంగా మండల స్పెషల్ ఆఫీసర్ బి.రవీంద్ర బాబు, తహసీల్దార్ సుజాత ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాల కోయవారి పాలెంలో ఎనిమిది కుటుంబాలు 25 మంది, ప్రత్తిపాడు జిల్లా పరిషత్ పాఠశాల గ్రామంలో మొత్తం 135 మంది ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామని తెలిపారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామాల స్పెషల్ ఆఫీసర్ లు హెల్త్ ఆఫీసర్ వి ఆర్ ఓ లు పర్యవేక్షణ చేస్తున్నారు.

గ్రామాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి - తెనాలి : తుపాను ప్రభావంతో అధికారులు అప్రమత్త మయ్యారు. పునరావాస కేంద్రాలను సిద్ధం చేశారు. తహశీల్దార్ కె.వి గోపాలకృష్ణ నేతృత్వంలో రూరల్ గ్రామం కొలకలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని కొమ్మమూరు కెనాల్ కాలువ కట్ట పై నివాసముంటున్న 51 మందిని పునరావాస కేంద్రానికి సోమవారం రాత్రి తరలిం చారు. గ్రామస్తులు, అధికారుల సహకారంతో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బాధితులకు ఏర్పాటుచేసిన భోజనాన్ని తహశీల్దార్ ప్రారంభించారు. సౌకర్యాలను గ్రామ రెవెన్యూ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ అధికారులు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. నవులూరు, ఆత్మకూరు, చిన్నకాకాని, నిడమర్రు, కాజా, నూతక్కి, ఎర్రబాలెం, పెద్దవడ్లపూడిలలో గల ప్రాథమిక జిల్లా పరిషత్ పాఠశాలలో పునరావస కేంద్రాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా పెద్దవడ్లపూడి గడ్డిపాటి కళ్యాణ మండపంలో కూడా పునరాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. తుపాన్ కారణంగా ప్రమాదానికి గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ కేంద్రాలకు తరలిరావాలని కోరుతున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు.

వచ్చేనెల 23, 24 తేదీల్లో

సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

నవంబర్ 23, 24 తేదీలలో తాడేపల్లిలో జరిగే సిఐ టియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తాడేపల్లి సిఐ టియు మండల కార్యదర్శి పల్లె కృష్ణ కోరారు. సోమవారం సాయంత్రం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి ప్రాతూరు రోడ్డు ఆటో కార్మికులను కలిసి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా కార్మిక చట్టాలను బిజెపి తీసుకు వచ్చిందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్చటం దుర్మార్గ మని అన్నారు. లేబర్ కోడ్‌ను రద్దు చేయాలనీ, డ్రైవర్లపై ఉరితాడు లుగా ఉన్న మోటార్ వెహికల్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని సిఐటియు డిమాం డ్ చేస్తోందన్నారు. ఒకవైపున పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరగ టంతో పాటు, ఆటో రంగ స్పేర్ పార్ట్స్ ధరలు పెరిగి ఆటో డ్రైవర్లు, ఆటో కార్మి కులు ఇబ్బందులు పడుతుంటే మోటార్ వాహన చట్టాలను సవరణ చేయ కుండా, ఆటో డ్రైవర్లకు రూ.15వేలు వేస్తామని కూటమి ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలు చేసిందన్నారు. వెంటనే ప్రతి ఆటో డ్రైవర్ అకౌంట్లో ఆ మొత్తాన్ని జమ చేయాలన్నారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు సంకూరు జోసఫ్ రాజు, ఆనంద్, భరత్, శ్రీనివాసరావు, వాసు, జాన్సన్, సుశీల్రావు, దుర్గారావు పాల్గొన్నారు.

ఏపీ సచివాలయ ఉద్యోగి నివాసంలో చోరీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ సచివాలయ ఉద్యోగి నివాస గృహంలో గుర్తు తెలియని దుండగులు చొరబడి విలువైన బంగారు,వెండి వస్తువులతో పాటు సుమారు రూ లక్షకు పైగా నగదును దోచుకెళ్లిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సేకరించిన వివరాల మేరకు... మంగళగిరి నియోజకవర్గ పరిధి దుగ్గిరాల కు చెందిన గోళ్ల గణేష్ వెలగపూడి ఏపీ సచివాలయం ఉద్యోగిగా పని చేస్తోన్నాడు. గత ఐదు నెలల క్రితం భార్య, ఇద్దరు కుమారులతో కలిసి దుగ్గిరాల నుంచి మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంలోని ఓ నివాసంలో అద్దెకు ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల దుగ్గిరాలలో నివాసం ఉంటున్న గణేష్ మాతమూర్తి అనారోగ్యానికి గురైంది. దీంతో గణేష్ ఈనెల 23వ తేదీన నివాస గృహానికి తాళాలు వేసి కుటుంబ సభ్యులతో కలిసి దుగ్గిరాల వెళ్లారు. తిరిగి సోమవారం ఏపీ సచివాలయంలో విధులు ముగించుకుని మార్గ మధ్యలో యర్రబాలెంలో తాను నివాసం ఉంటున్న గృహానికి చేరుకున్నాడు. ఇంటి తలుపులకు వేసి ఉన్న తాళాలు పగులగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్ళి చూడగా బీరువాలో బట్టలు, వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలో ఉన్న బంగారు, వెండి వస్తువులతో పాటు సుమారు రూ.లక్షకు పైగా నగదు మాయమైంది. దీంతో బాధితుడు డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాడు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తెనాలి

ప్రమాదవశాత్తూ రైలు ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకా రం తెనాలి విజయవాడ రైలు మార్గంలో దుగ్గిరాల-పెదవడ్లపూడి మధ్య మంచికలపూడి గ్రామానికి చెందిన జి.సూర్య ప్రసన్న పట్టాలు దాటుతూ మూడవ లైనులో వచ్చే గూడ్స్‌ను గమనించ లేదు. రైలు ఢీ కొట్టడంతో సూర్య ప్రసన్న అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచా రం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీ లించి కేసు నమోదు చేసినట్లు జిఆర్పి ఎస్సై వెంకటాద్రి తెలిపారు.

సవరించిన పరీక్షల షెడ్యూల్ విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో నవంబర్ 18 నుండి ప్రారంభం కానున్న పిజీ మూడో సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు పరీక్షల నిర్వహణ అధికారి ఆలపాటి శివప్రసాదరావు తెలిపారు. పరీక్ష ఫీజు చెల్లింపుకు నవంబర్ మూడో తేదీ వరకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. వంద రూపాయలు అపరాధ రుసుము తో 4వ తేదీ వరకు చెల్లించవచ్చునున్నారు.

వాహనం ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఫిరంగిపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నుదురుపాడు గ్రామ సమీపంలో గుంటూరు-కర్నూలు హైవేకి పక్కన ఉన్న అయ్యప్ప స్వామి గుడి సమీపంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. పోస్టు మార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచినట్లు చెప్పారు. మృతుని ఆచూకీ తెలిసినవారు ఫిరంగి పురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.శివరామకృష్ణ సెల్ 94409 00876కి సమాచారం ఇవ్వాలన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

కాల్వలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తాడికొండ

ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మతిచెందిన ఘటన తాడికొండ గ్రామ శివారు ఉన్న సిమెంట్ బ్రిక్స్ కంపెనీ వద్ద ఉన్న చప్టా వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లాం గ్రామానికి చెందిన పెండ్యాల నాగేశ్వరరావు (51) తాడికొండ అక్కదేవత చెరువుకు కొంత కాలంగా కాపలాగా పని చేస్తున్నాడు. గత శుక్రవారం డ్యూటీకి వెళ్లిన నాగేశ్వరరావు మరునాడు ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు బంధువుల వద్ద విచారణ చేసినా ఆచూకీ తెలియరాలేదు. సోమవారం తాడికొండ నుండి తాడికొండ అడ్డరోడ్డు వెళ్ళు రహదారిలో సిమెంట్ బ్రిక్స్ కంపెనీ వద్ద ఉన్న కాలువలో మృతదేహం ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ కె. వాసు తెలిపారు.

అసూయతో ఆటోకి నిప్పు

ప్రజాశక్తి- తాడేపల్లి

అసూయ.. ద్వేషంతో ముగ్గురు వ్యక్తులు ఆటోకి నిప్పు పెట్టిన ఘటన తాడేపల్లి పట్టణంలోని మహానాడులో చోటు చేసుకుంది. ఇళ్ల మధ్య ఆటో తగల బడుతూ పెద్ద ఎత్తున మంటలు చెలరేగటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దీనికి సంబంధించి తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానికంగా ఆటో నడుపుకునే అఖిల్ అనే యువకుడు అందరితో చనువుగా, చురుగ్గా మాట కలుపుతూ సరదాగా ఉంటాడు. దీన్ని మహానాడులోని 1,7,9, రోడ్లకకు చెందిన మాలిక్ సమ్మర్, జెట్టి కాటం రాజు, సయ్యద్ మీరా హమీద్ జీర్ణించుకోలేకపోయారు. అఖిల్‌ని ఎలాగైనా దెబ్బకొట్టాలని భావించారు. అందులో భాగంగానే ఆదివారం రాత్రి అందరూ నిద్ర పోయిన తర్వాత పెట్రోల్ తీసు కొచ్చి, అఖిల్ ఆటోపై పోసి నిప్పంటించారు. ఈ ఘటనలో ఆటో పూర్తిగా కాలిపోయింది. బాధితుడు అఖిల్ తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు డిఎస్‌పి సిహెచ్ మురళీకృష్ణ నేతత్వంలో, తాడేపల్లి సిఐ వీరేంద్రబాబు ఆధ్వర్యంలో ఎస్సై ప్రతాప్‌కుమార్ ఘటన జరిగిన 10 గంటలలోపే నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసును హెడ్‌కానిస్టేబుల్ వి.రవి, కానిస్టేబుళ్లు వి.ప్రసాద్‌రావు, ఎస్.రవికుమార్ రెండు బృందాలుగా ఏర్పడి గంటల వ్యవధిలోనే ఛేదించడంతో పోలీస్ అధికారులు అభినందనలు తెలిపారు.

వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - తాడేపల్లి : పెనుమాక ఉండవల్లి శివారులో గుర్తు తెలియని వాహనం ఢీకొని 70 ఏళ్ల వృద్ధుడు మృతి చెందాడు. మృతుడి వంటిపై కాఫీ రంగు చొక్కా, బ్లూకలర్ పూల లుంగీ ఉన్నాయి. మృతదేహన్ని తాడేపల్లి ఎస్సై ఎస్ కే.ఖాజావలి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుని సంబంధిత వ్యక్తులుంటే తాడేపల్లి పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని తెలిపారు.

మహారాజశ్రీ సత్తెనపల్లి 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 520/2022
ఓ.యస్.నెం. 352/17

బిట్వీన్ :
అడుసుమల్లి గోపయ్య .... పిటీషనర్/వాది
మరియు
అన్నం రమేష్ & మరియొకరు
..... రెస్పాండెంట్/ ప్రతివాదులు

టు : అన్నం రమేష్ తండ్రి వెంకటప్పయ్య, మోటారు మెకానిక్, నివాసము సత్తెనపల్లి పట్టణం & మండలం పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్

పై నెంబరు పిటీషన్ పై కోర్టువారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచూ యిబ్బందులు కలుగజేయుచున్నందున మీకు నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తము ఈ దావాను తేది 07-11- 2025 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదీన ఉదయం గం.10-30 గంటలకు పై కోర్టువారి ఎదట స్వయముగాగానీ, వకీలు ద్వారా గాని హాజరై పై దావాలో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేనియెడల పై దావాను మీ పరోక్షమందు తీర్మానించె దరని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వాయిదా: 07-11- 2025
సత్తెనపల్లి,
తేది : -10-25.

ఇట్లు
వి. పాపారావు, ఎం.ఏ. బి.ఎల్.
పిటీషనర్/వాది తరపు న్యాయవాది
సత్తెనపల్లి టౌన్ & మండలం పల్నాడు జిల్లా.
సెల్ : **9963035830**

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఫైనల్ డిక్రీ ఐ.ఎ. నెం. 1830/2025
ఇన్ ఓ.యస్.నెం. 13/2025

గణేశుని కోటేశ్వరరావు ... పిటీషనర్
ఎదిరి
గణేశుని హరిబాబు ...రెస్పాండెంట్

టు :
గణేశుని హరిబాబు, తండ్రి : వెంకటేశ్వర్లు, హిందు, వయస్సు 45 సం॥లు, నివాసం : విశ్వ బ్రాహ్మిణ్ కాలనీ, పెదనందిపాడు రోడ్డు, చిలకలూరిపేట, పల్నాడుజిల్లా.

చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు గల ఫైనల్ డిక్రీ పిటీషన్‌లో శ్రీ కోర్టువారు మీకు నోటీసులు ఎన్ని పర్యాయములు పంపినను తీసుకోకుండా కావాలని కాలయాపన చేయుచున్నారని తెలుపగా పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా సూచన చేసియున్నారు. సదరు ఆర్డరు ప్రకారం ది. 10-11-2025 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి ముందు వాయిదాకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

శ్రీ కోర్టువారి ఆదేశానుసారం

వాయిదా : 10-11-2025
స్థలం : చిలకలూరిపేట

డి.వి.నాగరాజు,
పిటీషనర్ తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.
సెల్ : **9849361677**

రైలు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తెనాలి

ప్రమాదవశాత్తూ రైలు ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం తెనాలి విజయవాడ రైలు మార్గంలో దుగ్గిరాల-పెద వడ్లపూడి మధ్య మంచి కలపూడి గ్రామానికి చెందిన జి.సూర్య ప్రసన్న పట్టాలు దాటుతూ మూడవ లైనులో వచ్చే గూడ్స్‌ను గమనించలేదు. రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు జిఆర్పి ఎస్సై వెంకటాద్రి తెలిపారు.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
యం.వి.ఒ.పి.నెం.240/2023

బిట్వీన్:
షేక్ అబ్దుల్ బరి ....పిటీషనరు
మరియు
ది.రిజనల్ మేనేజర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వగైరా ....రెస్పాండెంట్లు

టు,
ఆర్-2 : వల్లెపు శ్రీనివాస రావు, తండ్రి.కృష్ణయ్య, నివాసం.శ్రీనివాసరావు పేట 2వలైను, గుంటూరు (ఎ.పి.యస్. ఆర్.టి.సి.బస్సు డ్రైవరు నెం. AP07Z0390)

పై నెంబరు ఒ.పి.లోని పిటీషనరు తనకు యాక్సిడెంటులో తగిలిన దెబ్బలుకు నష్టపరిహారం కొరుచూ దాఖలు చేసిన పిటిషనులో 2వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం ది.07-11-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం. 10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:07-11-2025

జి.జ్ఞానేశ్వర్,
పిటీషనరు తరపు అడ్వకేట్,
గుంటూరు.

IN THE COURT OF I ADDI JUNIOR CIVIL JUDGE: VIJAYAWADA

O.S No. 380 OF 2023

Between :
Canara Bank, Gandhinagar Branch, Vijayawada, Andhra Pradesh
Rep by its Chief Manager ... Plaintiff
AND
1. Dalli Venkateswara Reddy
2. A. Durga Pradeep ... Defendants
To:
Defendant No.2
A. Durga Pradeep, S/o Krishna Rao, Aged about 41 years, D.No. 7-144, Near Vanga Veeti Ranga Statue, Guntur, Andhra Pradesh.

పై నెంబర్ దావాలో ప్రతివాది అయిన మీకు పై దావా నెంబర్ **380/2023** నోటీసులు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచునందున. ఈ పేపర్ ప్రకటన ద్వారా పై దావా సంగతులు తెలియ చేయవలసినదిగా పై కోర్టు వారు ఆదేశించియున్నారు. కావున **ది: 06/11/2025 ఉదయం గం. 10-30 ని. లకు** పై కోర్ట్ వారి ఎదుట స్వయంగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యతరములు తెలుపు కొలవలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మాణించెదరని ఈ మూలంగా తెలియచేయడమైనది.

వాయిదా తేది.06/11/2025)
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

Sri. B.SURYANARAYANA KUMAR, B.Com; BL;
B.SAI KRISHNA KARTHIK, MBA, LLB
ADVOCATES, BSNK Law Associates
D.No:32-15-104, Flat No: 01, Classic Towers,
Ratnamamba Street, Moghalrajpuram, Vijayawada-10
Cell No.98480 17859, 81859 56019

सेन्ट्रल बैंक ऑफ़ इंडिया
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

లక్ష్మీపురం బ్రాంచి, గుంటూరు
డోర్ నెం.5-66-228, 3వ లైన్, అశోక్ నగర్, గుంటూరు - 522002.
టెలిఫోన్ నెం: 0863-2231228, మొబైల్ నెం: 6304906665,
ఈ-మెయిల్ ఐడి bmgunt2364@centralbank.co

APPENDIX : IV-A [See provison to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకానికి సంబంధించిన అమ్మకం కమ్ ఈ-వేలం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన.

ఈ ప్రకటన ద్వారా ప్రజలందరికీ, ముఖ్యంగా ఋణగ్రహీత(లకు) మరియు హామీదారు(లకు) తెలియజేయడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు/చార్జ్ చేయబడ్డాయి కావున సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారి ఈ ఆస్తులను భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ పేర్కొన్న ఋణగ్రహీతలు మరియు హామీదారులు/తాకట్టుదారులు చెల్లించవలసిన మొత్తాన్ని రికవరీ చేయడానికి, ఈ ఆస్తులను **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతి పై **https://baanknet.com** అనే ఆన్‌లైన్ వెబ్ పోర్టల్ ద్వారా విక్రయించబడతాయి. రిజర్వ్ ధర, ఈఎండి మరియు ఇతర వివరాలు దిగువన పేర్కొనబడ్డాయి. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ **www.centralbankofindia.co.in** లో అందించిన లింక్‌ను చూడగలరు.

ఖాతాదారు/ఋణగ్రహీత/హామీదారు/ తాకట్టుదారు వివరాలు	తనఖాపెట్టిన ఆస్తుల వివరాలు	SARFAESI నోటీసుల వివరాలు	ఈ-వేలం వివరాలు
ఋణగ్రహీతలు: 1. శ్రీ యర్రం రాంబాబు, డోర్ నెం. 5-87-37/4బి, 4/1 అశోక్ నగర్, గుంటూరు, ఏపి-522002. **2. మెస్సర్స్ యర్రం వెంకట రమణ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ యర్రం రాంబాబు, లెటర్ హెడ్ ప్రకారం కార్యాలయ చిరునామా:** డి నెం:5-87-37/4బి, 4/1 లేన్, అశోక్ నగర్, గుంటూరు, ఏపి-522002. **ఫర్మ్ రిజిస్ట్రేషన్ ప్రకారం కార్యాలయ చిరునామా:** సర్వే నెం.38, బోయపాలెం, ఎడ్లపాడు గ్రామ మరియు పట్టణం, ఎడ్లపాడు మండలం, గుంటూరు, ఏపి-522233. **3. మెస్సర్స్ వెంకట రమణ కమర్షియల్ కార్పొరేషన్,** ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక యజమాని శ్రీ యర్రం రాంబాబు, డోర్ నెం.3-28-48/1, 6/1, బృందావన్ గార్డెన్స్ (సౌత్), గుంటూరు, ఏపి-522002. **4. శ్రీమతి యర్రం నాగ లక్ష్మి,** భర్త: శ్రీ యర్రం రాంబాబు, 4/1 అశోక్ నగర్, గుంటూరు, ఏపి-522002. **5. మెస్సర్స్ యర్రం వెంకట రమణ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,** శ్రీమతి కొల్లా నాగ లక్ష్మి, డోర్ నెం.5-87-37/4బి, 4/1, అశోక్ నగర్, గుంటూరు,	**ఆస్తి-1:** గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, 4వ లేన్, 1వ క్రాస్ రోడ్, అశోక్ నగర్, గుంటూరులో ఉన్న ఆస్తి. డి.నెం. 8/7 లో ఎకరా 0-54 సెంట్లు, డి.నెం. 8/8 లో ఎకరా 1-33 సెంట్లు, మొత్తం రెండు నెంబర్లలో ఎకరా 1.87 సెంట్లు విస్తీర్ణంలో గల ప్లాట్ నెం.5 లో ఉత్తరం వైపున ఉన్న 240 చదరపు గజాల విస్తీర్ణంలో డోర్ నెం.5-87-37/4బి కలిగిన ట్రిప్లెక్స్ నివాస ఇల్లు శ్రీ యర్రం నరసింహారావు గారి కుమారుడు శ్రీ యర్రం రాంబాబు మరియు శ్రీ యర్రం రాంబాబు గారి భార్య శ్రీమతి యర్రం నాగ లక్ష్మి పేరు మీద ఉంది. **హద్దులు: తూర్పు:** బొందలపాటి శ్రీరాములు గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** వై. రాంబాబు మరియు వై. నాగ లక్ష్మి గార్లకి ప్రత్యేక ప్రవేశం మరియు నిష్క్రమణ కోసం వదిలిపెట్టిన మార్గం, **పడమర:** ఏ. హనుమంతరావు గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** వి. గాజులక్ష్మి గారికి చెందిన ఆస్తి. **ఆస్తి-2:** గుంటూరు జిల్లా, గుంటూరు, నల్లపాడు సబ్ డివిజన్, 4వ లేన్, శ్యామలా నగర్, ఇండియన్ స్ప్రింగ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ దగ్గర, స్తంభాలగరువు ఏరియా, సంతోషిమాత గుడి వెనుక వైపు, డి.నెం. 206/1, డోర్ నెం.2-14-126/2 దగ్గర ఉన్న 818 చదరపు గజాల స్థలం. ఈ స్థలం శ్రీ యర్రం నరసింహారావు గారి కుమారుడు శ్రీ యర్రం రాంబాబు గారి పేరు మీద గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ చేయబడినది. **హద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర:** శ్రీ. కొండా పిచ్చయ్య గారి ఆస్తి, **ఉత్తరం:** సంతోషిమాత గుడి.	**డిమాండ్ నోటీసు 13(2): జారీ చేసిన తేదీ: 13-02-2019** **బకాయి మొత్తం: రూ. 7,36,38,275/-** (రూపాయలు ఏడు కోట్ల ముప్పై ఆరు లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల డెబ్బై ఐదు మాత్రమే) మరియు దానిపై వడ్డీ. **స్వాధీన నోటీసు 13(4): జారీ చేసిన తేదీ: 13-06-2025** **అమ్మకం చేయు ఉద్దేశము యొక్క నోటీసు (SARFAESI ACT 2002, రూల్ 8(6) ప్రకారం): తేదీ: 16-09-2025**	**ఆస్థి-1: రిజర్వ్ ధర: రూ. 2,60,91,000/-** (అక్షరాల రెండు కోట్ల అరవై లక్షల తొంభై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ఈఎండి:రూ.26,09,100/-** (అక్షరాలా ఇరవై ఆరు లక్షల తొమ్మిది వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **ఆస్థి-2: రిజర్వ్ ధర: రూ. 2,98,16,000/-** (అక్షరాల రెండు కోట్ల తొంభై ఎనిమిది లక్షల పదహారు వేల రూపాయలు మాత్రమే) **ఈఎండి:రూ.29,81,600/-** (అక్షరాలా ఇరవై తొమ్మిది లక్షల ఎనభై ఒక్క వేల ఆరు వందల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపు మొత్తం: రూ. 50,000/-**

ఏపి-522002. **6. శ్రీ యర్రం రాంబాబు,** డోర్ నెం. 5-87-37/4బి, 4/1 అశోక్ నగర్, గుంటూరు, ఏపి-522002.
హామీదారులు: 1. యర్రం వెంకట రమణ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ. యర్రం రాంబాబు, డోర్ నెం. 5-87-37/4బి, 4/1 అశోక్ నగర్, గుంటూరు, ఏపి-522002. **2. మెస్సర్స్ వెంకట రమణ కమర్షియల్ కార్పొరేషన్,** శ్రీమతి యర్రం నాగ లక్ష్మి, భర్త: శ్రీ యర్రం రాంబాబు, 4/1, అశోక్ నగర్, గుంటూరు, ఏపి-522002. **3. యర్రం వెంకట రమణ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,** శ్రీమతి కొల్లా నాగ లక్ష్మి, డోర్ నెం. 5-87-37/4బి, 4/1, అశోక్ నగర్, గుంటూరు, ఏపి-522002.

ఈ వేలం తేది మరియు సమయం : 25.11.2025 & ఉదయం 11.00 గం.ల నుండి సాయంత్రం 4.00 గం.ల వరకు

ఆస్తిలోని అన్ని ఐటమ్‌లకు ధరావత్తు చెల్లించుటకు చివరి తేది: 25.11.2025 & సాయంత్రం 4.00 గం.ల లోపు

ఈ ప్రకటన ద్వారా పైన పేర్కొన్న తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు ఋణానికి సంబంధించిన ఋణగ్రహీత(లకు) మరియు హామీదారు(లకు) సెక్యూరిటీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) ప్రకారం ఇచ్చిన నోటీసుగా కూడా పరిగణించబడుతుంది. వేలంలో పాల్గొనడానికి, ఆసక్తిగల బిడ్డర్లు తమ వివరాలను సర్వీస్ ప్రొవైడర్ అయిన **https:/baanknet.com** లో ముందుగానే రిజిస్టర్ చేసుకోవాలి మరియు యూజర్ ఐడీ & పాస్‌వర్డ్ పొందాలి. ఆసక్తిగల బిడ్డర్లకు కేవలం పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవాలని సలహా ఇవ్వడమైనది. బిడ్డర్లు విద్యా సంబంధిత వీడియోల కోసం **https:/baanknet.com** ను సందర్శించవచ్చు. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కోసం, దయచేసి బ్యాంకు వెబ్‌సైట్: **www.centralbankofindia.co.in.** లో అందించిన లింక్‌ను చూడగలరు. బిడ్డర్ **https:/baanknet.com** వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకొని, కేవైసీ డాక్యుమెంట్‌లను అప్‌లోడ్ చేయాలి. సర్వీస్ ప్రొవైడర్ ద్వారా కేవైసీ డాక్యుమెంట్ల ధృవీకరణ పూర్తయిన తర్వాత, ఈఎండీ మొత్తాన్ని NEFT/ట్రాన్స్‌ఫర్ ద్వారా గ్లోబల్ ఈఎండీ వాలెట్‌లో డిపాజిట్ చేయాలి. మరిన్ని వివరాల కోసం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారిని సంప్రదించండి. మొబైల్: **6304906665**. నిబంధనలు మరియు షరతులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధనల ప్రకారం కచ్చితంగా ఉంటాయి.

సర్ఫేసి చట్టం, 2002 ప్రకారం చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు నోటీసు

తేదీ: 22-10-2025, ప్రదేశము: లక్ష్మీపురం, గుంటూరు **అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

CHANGE OF NAME

I **CHALLA VEERAIAH** (Old Name) S/o Yedukondalu, D.No. 1-257, Kuragallu (Village), Mangalagiri Mandal, Guntur District. Andhra pradesh.

Do here by publish inform that i have changed my name as **MUDRABOINA VEERA RAGHAVULU** (New name) **S/o Yedukondalu**, D.No. 1-257, Kuragallu (Village), Mangalagiri Mandal, Guntur District. Andhra pradesh.

వేలం ప్రకటన

IN THE COURT OF THE IV ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) : GUNTUR
EP. No. 58/2022 in O.S. No. 671/2017

Between:
Golla Malakondaiah ...D.Hr
AND
Arava Guravaiah ...J.Dr

పై నెంబరు ఇ.పి.లో యిస్తీహారు జారీకాబడి జప్తు ఖాయమైన జె.డి.ఆర్ తాలుకు షెడ్యూలు ఆస్తిని వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు **ది.18-11-2025**కి వాయిదావేసినారు. కావున వేలం పాటలో పాల్గొనదలచిన వారు **ది.18-11-2025న ఉ.గం. 10-30ని.**లకు పైకోర్టు వారి ఎదుట హాజరై వేలంలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. వేలం షరతులు ఇతర వివరాలకు కోర్టు నాజర్‌గారిని సంప్రదించగలరు.

Schedule:Property-A: Guntur Dt., & Sub Division Guntur Municipal corporation area, Guntur City, 2/18th Line, Brodipet, Old Municipal Ward No.2, New Ward No.5 T.S.No. 365 Near Door No. 5-61-18, 5-61-19, of Brundavanam Apartment is being bounded by; **East:**Property of belongs to M.Koteswaramma, **South**:Property belongs to Syed Ahammed Zilan Saheb, **West:** Property belongs to T. Seshadri, **North:** Municipal corporation Road, With in the above said boundaries an extent of 298-1/2 Sq Yards or 249-57 Sq.Mts., site including unspecified and undivided part 19-9 Sq. Yards or 16-63 Sq.Meters site.

Schedule-B: A-Schedule related unspecified and undivided part 19-9Sq.yards or 16-63 Meters site Brundavanam Apartment, 2nd Floor Flat No.202 is being bounded by, **East:**Open to Sky, **South:** Property belongs to Mukka Galaiah, Flat, **West:** Open to Sky, **North:** Common Corridor With in these boundaries in extent of 900Sq.feet(including common area) area stilled floor in second floor No.202 flat related to that flat total common and joint rites facilities easement rites, in parking area two wheeler parking area including.

(By Order of the Court)
DHR Value : Rs. 15,00,000/-
Amina Value : Rs. 20,00,000/-
వేలం తేది:18-11-2025
ఫర్ ధర్ హియరింగ్: 26-11-2025

K.V.K. SURESH, Advocate for D.Hr,
Guntur, Cell:9849017544

మహారాజశ్రీ గుంటూరు 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.No.867/2025 In O.S.No.278/2024

బిట్వీన్ :
కారసాని పద్మావతి మరియు కొంతమంది
...పిటీషనర్లు/వాదుల
Vs
కారసాని సుబ్బా రెడ్డి మరియు కొంతమంది
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
3వ ప్రతివాది: కామిరెడ్డి భాస్కర్ రెడ్డి S/o.బాలగంగా రెడ్డి, R/o.D.No. 18-8-4, 4 వ లైను, గుంటూరు వారి తోట, గుంటూరు(జిల్లా)
4వ ప్రతివాది : కామిరెడ్డి రంగా రెడ్డి, S/o.బాలగంగా రెడ్డి ,R/o. D.No.18-8-4, 4 వ లైను, గుంటూరు వారి తోట, గుంటూరు(జిల్లా)
7వ ప్రతివాది : షేక్ చిన మస్తాన్ వలి, S/o.లేట్ ఖాసీం వలి ,R/o. D.No 26-20-264,4 వ లైను, శివరాం నగర్, గుంటూరు(జిల్లా)
10వ ప్రతివాది:యక్కంటి నాగి రెడ్డి, S/o.రత్నా రెడ్డి, R/o.నాగవరం గ్రామం, క్రోసూరు మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావా లో శ్రీ కోర్టు వారు మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీకు నోటీసులు నిమిత్తం ది. 29-10-2025 నకు వాయిదా వేసి యున్నారు. కావున ఆ వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై తెలిపిన కోర్టు లో మీరు అందరూ స్వయంగా గాని లేదా మీ లాయర్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని తెలపటమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతి మేరకు)

వాయిదా తేది:29-10-2025

ఇట్లు
ఎం. సుకన్య,
పి. స్వాతి,
పిటీషనర్లు/వాదులు తరపు అడ్వకేట్స్,
గుంటూరు, సెల్.9492088609.

పల్నాడు మొత్తం మొంథా వానలు

- విద్యాసంస్థలకు నేడూ సెలవు
- కంట్రోల్ రూమ్‌ల నంబర్లను ప్రకటించిన కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మొంథా తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా సోమవారం వర్షం కురిసింది. పత్తి, మిర్చి, మొక్కజొన్న పైర్లను ఈ వాన దెబ్బతీసింది. మరోవైపు తుపాను నేపథ్యంలో జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తమైంది. మంగళవారం కూడా విద్యాసంస్థలకు కలెక్టర్ కృతిక శుక్ల సెలవు ప్రకటించారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలనే విజ్ఞప్తితోపాటు అత్యవసర సహాయ చర్యల కోసం ప్రాంతాల వారీగా కంట్రోల్ రూమ్‌ల నంబర్లను వెల్లడించారు.

పల్నాడు జిల్లా కలెక్టరేట్ : 08647-252999, సత్తెనపల్లి : 08641-233400, నరసరావుపేట : 9949067438, గురజాల 9177243579, అమరావతి 9505857419, అచ్చంపేట : 9959714218, బెల్లంకొండ : 9652344366, క్రోసూరు : 8500513410, ముప్పాళ్ల : 9652960201, నకరికల్లు : 9949559933, పెదకూరపాడు : 7661048779, రాజుపాలెం : 9963084109, సత్తెనపల్లి : 9618771624, వినుకొండ : 9642976534, చిలకలూరిపేట : 6301851765, నాదెండ్ల : 9440039426, యడ్లపాడు : 8121715198, నరసరావుపేట : 9849119654, రొంపిచర్ల : 9182596258, శావల్యాపురం : 7670916783, బొల్లాపల్లి : 8639706631, ఈపూరు : 9959142946, నూజెండ్ల : 9912934995, గురజాల : 9652318484, దాచేపల్లి : 7013489112, మాచవరం : 9493443067, పిడుగురాళ్ల : 95536043440, కారంపూడి : 7093004566, దుర్గి : 9573271041, వెల్దుర్తి : 6300502015, రెంటచింతల : 998991002, మాచర్ల : 6302817715.. మున్సిపల్ కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్లు... నరసరావుపేట : 08647-222001, చిలకలూరిపేట : 08647-253994, వినుకొండ : 08646-273656, పిడుగురాళ్ల : 9440934662, మాచర్ల : 9849905838, సత్తెనపల్లి : 9849908716, గురజాల : 9666809692, దాచేపల్లి : 7981597879. భారీవర్షాలకు సంబంధించి ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే ఈ నంబర్లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.



లోతట్టు ప్రాంతాల్లో ఆర్‌డిఒ పరిశీలన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మొంథా తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు పడే అవకాశమున్న నేపథ్యంలో సత్తెనపల్లిలో జలమయమయ్యే లోతట్టు ప్రాంతాలను అధికారులతో కలిసి ఆర్‌డిఒ జి.రమణకాంత్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. నాగన్నకుంట, సుందరయ్య కాలనీ తదితర శివారు కాలనీల్లో పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు లో లెవల్ చప్టాల వద్ద పూడుకుపోయి నీటి ప్రవాహం తక్కువగా ఉన్న చప్టాలను పరిశీలించిన ఆయన తూటాకు, ఇతర వ్యర్థాలను పొక్లెయిన్ల ద్వారా తొలగింపజేశారు. సత్తెనపల్లి మండలం నందిగామలో లోలెవెల్ చప్టా వద్ద నీటి ప్రవాహానికి ఆటంకంగా వున్న గుర్రపు డెక్కను తొలగించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. గుడిపూడిలో కోతకు గురైన కల్వర్టును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశీలనలో తహశీల్దార్ కెఎస్ చక్రవర్తి , ఎంపిడిఒ బి.శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు ఎ.అమరేశ్వరరావు పాల్గొన్నారు.



రైతులు నష్టపోకుండా చర్యలు : జిల్లా వ్యవసాయాధికారి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

తుపాను నేపథ్యంలో రైతులు పంట నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులను పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు ఆదేశించారు. మాచర్ల మార్కెట్ యార్డులోని వ్యవసాయ సహాయ సంచాలకులు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల వ్యవసాయ అధికారులతో ఆయన సోమవారం సమావేశమయ్యారు. తుపాను సన్నద్ధతపై చర్చించారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని, పంటలేమీ కోయెద్దని సూచించారు. పొలాల్లో కాల్వలు తీసి నీరు బయటకు పోయేలా చూసుకోవాలన్నారు. పత్తి పంట నీటిలో బాగా తడిస్తే ముల్టి-కె (13-0-45) ఎకరానికి ఒక కేజీ చెప్పున పిచికారీ చేసుకోవాలని, ఆకులు ఎర్ర బడకుండ మెగ్నీషియం సల్ఫేట్ పిచికారీ చేసుకోవాలని చెప్పారు. మండల వ్యవసాయ అధికారులు అందరూ వారి పరిధిలోని అన్ని గ్రామాల రైతులకు ఈ విషయాలను తెలియజేయాలని, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని, ఎవరికీ సెలవులు మంజూరు చేయబడవని అన్నారు. కార్యక్రమంలో మాచర్ల సహాయ వ్యవసాయ సంచాలకులు, మాచర్ల జగదీశ్వరరెడ్డి, ఐదు మండలాల ఏవోలు పాపకుమారి, లక్ష్మారెడ్డి, అమీర్‌రెడ్డి, బాలాజీ గంగాధర్, నరసింహారావు పాల్గొన్నారు.

వానలు.. పత్తి రైతులకు అదనపు ఖర్చులు..

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఇటీవల వానలతో పత్తి, మిర్చి పొలాల్లో నీరు నిలిచి వెళ్లడానికి వీలవడం లేదు. మరో వారంపాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది. ఇప్పటికే వానల కారణంగా పైరుకు చీడపీడలు, పురుగు, దోమలు ఆశించిచడం, కలుపు పెరగడంతో వాటి నివారణ కోసం రైతులు రెండు, మూడు సార్లు మందులను పిచికారీ చేయాల్సి వస్తోంది. ఇప్పటికే ఒక్కో ఎకరాకు రూ.45-50 వేలు పెట్టుబడి పెట్టిన రైతులు అదనంగా రూ.10 వేల వరకూ ఖర్చు చేయాల్సి వస్తోంది.

గతేడాది మండలంలో 4250 ఎకరాల్లో సాగైన పత్తి ఈ ఏడాది 3875 ఎకరాలకు పరిమితమైంది. ప్రస్తుతం ముదురు పత్తి ఎకరానికి 5,6 క్వింటాళ్లు, లేత పైర్లకు 3, 4 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఎడతెరిపి లేని వానల కారణంగా ముదురు పత్తి తడిసి రంగు మారటం, కాయ కుళ్లుగా మారడం వంటి పరిస్థితులు నెలకొన్నాయి. లేత పంటలో ఒకటిన్నర క్వింటాళ్ల పత్తి రంగు మారుతుందని ముదురు, లేత పంటల్లో మరో క్వింటాన్నర వరకు గూడ, పూత, పిందే రాలిపోతోందని రైతులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తాము నష్టాల బాటలో ఉన్నామని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పత్తికి ప్రభుత్వం రూ.8130 మద్దతు ధరను ప్రకటించగా ప్రైవేటు వ్యాపారులు రూ.6000-6200కు మించి కొనడం లేదు. ఎకరాకు 12-15 క్వింటాళ్ల దిగుబడికి అవకాశం ఉంది. తాజా వానలతో రెండు మూడు క్వింటాళ్ల దిగుబడి తగ్గొచ్చని రైతులు చెబుతున్నారు. ఈ పరిస్థితులన్నింటి దృష్ట్యా సిసిఐ ద్వారా పత్తి కొనుగోలను సత్వరం ప్రారంభించాలని, వర్షానికి తడిసిన, కాయ కుళ్లిన పత్తిని కూడా మద్దతు ధరకు కొనాలని రైతులు కోరుతున్నారు.






హరీష్‌ను సత్కరిస్తున్న మద్దుల నరేష్ కుమార్ తదితరులు

వశిష్ట సహకారం.. కబడ్డీలో విజయం..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా


బెహరాన్‌లో జరిగిన ఇటీవల జరిగిన 3వ ఏషియన్ యూత్ గేమ్స్ అండర్-18 కబడ్డీలో ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం పాపన్నపాలెం గ్రామానికి చెందిన గద్దె హరీష్ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. హరీష్‌కు నరసరావుపేట వశిష్ట జూనియర్ కళాశాల యాజమాన్యం సహాయ సహకారాలు అందించడంతో పాటు స్పాన్సర్‌గానూ వ్యవహరించింది. జట్టు విజయం సాధించడంతోపాటు ఇందుకు కీలక పాత్ర వహించిన హరీష్‌ను వశిష్ట జూనియర్ కళాశాల డైరెక్టర్ మద్దుల నరేష్ కుమార్ సోమవారం అభినందించారు. ప్రతిభ కలిగిన పేద క్రీడాకారులకు తాము సహాయ సహకారాలు అందిస్తామన్నారు. తమ కళాశాలలో విద్యార్థులకు విద్యతోపాటు అనుభవం కలిగిన పీడీ సురేష్ శిక్షణ శిక్షణిస్తున్న దృష్ట్యా తమ కళాశాల విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటారన్నారు. కళాశాల ఛైర్మన్ మద్దుల కోటేశ్వరరావు మాట్లాడుతూ తాము స్పాన్సర్‌గా వ్యవహరించిన హరీష్ సత్తా చాటడం పట్ల సంతోషంగా ఉందన్నారు. హరీష్‌ను వైస్ ఛైర్మన్ నర్రా శేషగిరిరావు, గుంటూరు జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ మాజీ సెక్రెటరీ వైవి చిరంజీవి, పల్నాడు జిల్లా సెక్రటరీ ఎన్.సురేష్, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ యలమంచిలి శ్రీకాంత్, డైరెక్టర్ నల్లపాటి శ్రీకాంత్, భవిరిశెట్టి మదన రాజారావు, ప్రిన్సిపల్ శివనాగేశ్వరరావు, పీడీలు సురేష్, నరసింహారావు, యలమంద, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. ఇదిలా ఉండగా గద్దె హరీష్‌తోపాటు ఆంధ్రప్రదేశ్ సీనియర్ కబడ్డీ జట్టు కెప్టెన్ కోట్ల గోపీచంద్‌ను ఎంఎం కళాశాలల ఛైర్మన్ మెదరమెట్ల రామశేషగిరిరావు సత్కరించారు. నరసరావుపేట మండలం కేసానుపల్లిలోని కాలేజీలో పల్నాడు కబడ్డీ అసోసియేషన్ తరుపున ఇద్దరు క్రీడాకారులను సత్కరించారు.



విద్యుత్ సదుపాయం కల్పించండి.. : సిపిఎం

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని వితంరాజుపల్లి గ్రామం వీరపనేని నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం స్థానిక సచివాలయం వద్ద నిరసన తెలిపి అధికారులకు నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం గ్రామ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాలనీలో రాత్రివేళ పాములు సంచరిస్తున్నాయని, విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని, ఇంటింటికి కరెంట్ మీటర్ ఇవ్వాలని, సిసి రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపచాలని కోరారు. కాలనీలో కమ్యూనిటీ హాల్ కోసం వదిలిపెట్టిన స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించి ఆక్రమణకు గురి కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో హనుమంత్‌రెడ్డి, సరిత, కృష్ణవేణి, కోటమ్మ, నాగలక్ష్మి పాల్గొన్నారు.



36 మంది న్యూటన్స్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - మాచర్ల

మండలంలోని అలుగురాజుపల్లి సమీపంలోని న్యూటన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కాలేజీలో చెన్నయ్‌కు చెందిన నిస్సాన్ అటోమోటీవ్ కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. తమ విద్యార్థులు 36 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ జున్న శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎంపికైన వారిని శ్రీనివాసరెడ్డితోపాటు ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ బి.నరసింహారావు, టిపిఓ డి.రామ్మోహన్‌రెడ్డి, విభాగాధిపతులు అభినందించారు.

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి ఎమ్మెల్యే ఫిర్యాదు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, కూటమి నాయకులు సోమవారం బాపట్ల జిల్లా ముప్పారంలోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం కలిశారు. పారిశ్రామికవేత్త బత్తిని నాగేశ్వరావుపై అక్రమ కేసులు, ఇటీవల కాటికాపరి ఎఫ్రాన్ హత్య కేసు వివరాలు మంత్రికి ఎమ్మెల్యే వివరించారు. మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని, ఎఫ్రాన్ హత్యలో ఆయన పాత్ర ఉందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ కేసులో సూత్రధారులను, పాత్రధారులను, బత్తిని నాగేశ్వరావుపై అక్రమ కేసులు పెట్టి వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి స్పందిస్తూ డిజిపి, ఎస్పీతో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు.



అధ్వానంగా వసతి గృహాలు





అధ్వానంగా మరుగుదొడ్లు

ప్రభుత్వ స్థలం ఉన్నా.. అద్దె భవనాల్లోనే కొనసాగింపు

దారుణంగా మరుగుదొడ్లు... రోగాలబారిన పడుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని బిసి వసతి గృహాలు సమస్యలకు నిలయాలుగా మారాయి. బిసి వసతి గృహానికి ప్రభుత్వ స్థలం ఉన్నా.. అద్దె భవనాల్లో బిసి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మరుగుదొడ్ల పరిస్థితి అయిన మరీ దారుణంగా ఉంది. అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారు. బిసి బాలుర కళాశాల వసతి గృహానికి ఐదేళ్లుగా కమాటిలేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు.. మంగళగిరి పట్టణంలో ఎస్సీ బాలుర వసతి గృహం సొంత భవనం ఉంది. ఎస్సీ బాలికల వసతి గృహం ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో నడుస్తుంది. రెండు సంవత్సరాల క్రితం ఎస్సీ బాలికల, కళాశాల బాలికల భవన నిర్మాణం ప్రారంభమైంది. ఇప్పటివరకు నిర్మాణం పూర్తి కాలేదు. దీంతో వసతి గృహం పక్కనే ఉన్న స్కూల్లో కొన్ని రూముల్లో బాలికలు, కళాశాల బాలికలు ఉంటున్నారు. 125 మందికి నాలుగు బాత్రూంలు, నాలుగు మరుగుదొడ్లు ఉన్నాయి. మరుగుదొడ్ల బాలికలు ఇబ్బందులు పడుతున్నారు. 125 మందికి ఉండాల్సిన మరుగుదొడ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఎస్సీ బాలుర వసతిగృహం సొంత భవనంలో ఉంది. 2009 సంవత్సరంలో నిర్మాణం చేశారు. అంతకుముందు ఎస్‌సి బాలుర భవనం ఉంది. శిథిలావస్థలో చేరడంతో పునర్నిర్మాణం 2009 సంవత్సరంలో నిర్మించారు. ఇక్కడ 24 మంది విద్యార్థులు ఉంటున్నారు. మరుగుదొడ్ల తక్కువగా ఉండటం వలన దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారు. వంట గది నిర్మాణానికి నిధులు కేటాయించినట్లుగా వార్డెన్ తెలిపారు. త్వరలో నిర్మాణం చేపడతామని చెప్పారు. బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో 58 మంది విద్యార్థులు ఉంటున్నారు. ఈ భవనం కూడా అద్దె భవనం లో ఉంటున్నారు. బయట అద్దెల పెరగడంతో ప్రభుత్వ చెల్లించే హద్దులు సాలడం లేదంటూ యజమానులు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నట్లుగా వార్డెన్ తెలిపారు. ఇక్కడ కూడా మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉంది. నాలుగు మాత్రమే ఉన్నాయి. వీరికి కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం సకాలంలో అందించడం లేదని విద్యార్థులు తెలిపారు. ఆరు సంవత్సరాల క్రితం కొప్పురా కాలనీలో బీసీ బాలుర వసతి గృహం శిథిలావస్థకి చేరడంతో పడగొట్టారు. దాని స్థానంలో కొత్త భవనం నిర్మించడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వలన బీసీ విద్యార్థులు ఈ ప్రాంతంలో ఎంతో నష్టపోవాల్సి వస్తుంది. జిల్లా బిసి సంక్షేమ డైరెక్టర్ ఖాళీగా ఉన్న స్థలాన్ని పరిశీలించారు. భవన నిర్మాణానికి చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. బీసీ బాలుర, బాలికల కళాశాల వసతి గృహం ప్రభుత్వం నిర్మిస్తే 1000 మంది విద్యార్థులు చేరే అవకాశం ఉందని వార్డెన్లు తెలుపుతున్నారు. అందుకు చర్యలు మాత్రం ప్రభుత్వం తీసుకోవడం లేదు. ప్రభుత్వ వసతి గృహాల నిర్మాణం చేస్తే మంగళగిరిలో ప్రయివేటు హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు వచ్చే అవకాశం ఉంది. అన్ని హాస్టల్లోనూ మరుగుదొడ్ల శుభ్రం చేయడానికి, లైట్లు దెబ్బతింటే మరమ్మతులు చేసేందుకు ప్రభుత్వం చెల్లించే మెయిన్టెనెన్స్ ఖర్చులు ఇవ్వడం లేదని వార్డెన్లు తెలియజేస్తున్నారు. దీంతో మరుగుదొడ్లు ఐదు రోజులకు ఒకసారి కూడా శుభ్రం చేయలేని పరిస్థితిలో ఉన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచడం లేదు. కళాశాలలో చదివే విద్యార్థులకు రోజుకు 53 రూపాయలు ఎలా సరిపోతుందని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. కనీసం వంద రూపాయయి అయినా చెల్లిస్తే బాగుంటుందని, మెనూ ప్రకారం భోజనం పెడుతం జరుగుతుందని చెప్పారు. వసతి గృహాల సమస్యల పరిష్కారానికి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధి స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



బిసి వసతి గృహ ప్రభుత్వ స్థలం



కొలకలూరులో ఖాళీగా దర్శనమిస్తున్న వసతి గృహం

ఇంటిబాట పట్టిన విద్యార్థులు

ప్రజాశక్తి - తెనాలి

మొంథా తుపాను ప్రభావంతో సంక్షేమ వసతి గృహాలు మూతపడ్డాయి. ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా అధికారులు ఈనెల 29 వరకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఇంటి బాట పట్టారు. వసతి గృహాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. వాతావరణ శాఖ, ఉన్నతాధికారులు ముందస్తు హెచ్చరించిన నేపథ్యంలో విద్యార్థుల క్షేమం దృష్ట్యా వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్థులను ఇళ్లకు పంపారు. పట్టణంలో సంక్షేమ వసతి గృహాలలో తలదాచుకుంటున్న విద్యార్థుల వివరాలను పరిశీలిస్తే బాలికల గిరిజన గురుకుల పాఠశాలలో 113 మంది విద్యార్థినిలు ఉండగా, బాలుర పాఠశాలలో 73 మంది విద్యార్థులు ఉన్నారు. అలాగే ఎస్సీ బాలికల వసతి గృహం-1లో 13, ఎస్సీ బాలికల వసతి గృహం-2లో 45, బాలుర వసతి గృహం-1లో 47, కొలకలూరు ఎస్సీ బాలుర వసతి గృహంలో 27, పట్టణంలోని బిసి బాలుర వసతి గృహంలో 85 మంది విద్యార్థులు ఉన్నారు. పట్టణంలోని కళాశాల బాలుర వసతి గృహంలో 22, కళాశాల బాలికల వసతి గృహంలో 47, బీసీ కళాశాల బాలుర వసతి గృహంలో 50, బిసి కళాశాల బాలికల వసతి గృహంలో 125 మంది విద్యార్థినిలు ఉన్నారు. పాఠశాల విద్యార్థులకు, జూనియర్ కళాశాలలకు ఈనెల 29 వరకు ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో ఆ విద్యార్థులు ఇంటి బాట పట్టారు.

యుద్ధప్రాతిపదికన రోడ్డు నిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధానిలోని గుంటూరు - తుళ్లూరు రోడ్డు నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెదపరిమి నుండి రాయపూడి వరకు గోతులు పడి ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాన్ని సోమవారం సిపిఎం నాయకులు జె.నవీన్ ప్రకాష్, పేరం బాబురావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ గుంటూరు నుండి తుళ్లూరు వచ్చే రాజధాని రహదారిపై పెదపరిమి నుండి రాయపూడి వరకు భారీగా గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి చేతులు దులిపేసుకోవడం సరికాదన్నారు. ఈ రోడ్డుపై భారీ గుంతల వలన వాహనాలు పల్టీలు కొడుతున్నాయని, ఈ రోడ్డుపై ప్రయాణం సర్కస్ ఫీట్స్ లాగా మారిందని, ప్రయాణికులు గుండెలను అరచేతిలో పెట్టుకొని భయం భయంగా ప్రయాణం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. అధికార యంత్రాంగం మాత్రం ప్యాచ్ వర్కులతో సరిపెడుతున్నారని అన్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని అధికారులు చెబుతున్నారని, ఆచరణలో మాత్రం భారీ గోతులు పడ్డ చోట తాత్కాలిక మరమ్మతులతో సరిపెడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం,అధికారులు స్పందించి ఈ రోడ్డుపై భారీ గుంతల కారణంగా ప్రమాదాలు జరగకముందే మేల్కొనాలని, పెదపరిమి నుండి రాయపూడి వరకు భారీ గుంతలు పడ్డ రోడ్డు నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టాలని రవి కోరారు.



గుంతలు పడ్డ రోడ్డును పరిశీలిస్తున్న సిపిఐఎం నాయకులు

రైతులు ఆందోళన చెందొద్దు

యార్డుకు రెండు రోజులు సెలవు



దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డు

ప్రజాశక్తి - దుగ్గిరాల

రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని యార్డులో ఉన్న పసుపు పట్టాలు కప్పి సురక్షితంగా ఉంచామని యార్డు చైర్మన్ ఉన్నం ఝాన్సీ తెలిపారు. స్థానిక యార్డ్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులకు చెందిన పసుపును సురక్షితంగా కాపాడుతామన్నారు. తాము తమ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని భరోసాని ఇచ్చారు. యాడ్ చైర్మన్ ఫోన్ నెంబర్ 9397 092772 యార్డ్ సెక్రటరీ ఫోన్ నెంబర్ 9182 361223 లకు సంప్రదించా లన్నారు. యాడ్ సెక్రెటరీ జెవి సుబ్బారావు మాట్లాడుతూ తుఫాను తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉన్నందున మంగళవారం బుధవారం యార్డుకు సెలవు ప్రకటించినట్లు తెలిపారు .రైతులు ఎవరు పసుపు యార్డుకు తీసుకురావద్దన్నారు ఇది ఇలా ఉండగా సోమవారం రైతులు 616 బస్తాలు 4 62 తింటాడు పసుపును విక్రయించారు. క్వింటాలు కనిష్ఠ ధర 10900 గరిష్ఠ ధర11 811 సకుటు ధర 11661 రూపాయలు పలికాయి.

వెయిట్ లిఫ్టింగ్‌లో దమ్ము తేజకు సిల్వర్ మెడల్



ప్రజాశక్తి-తెనాలిరూరల్

రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఎస్జిఎఫ్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో తమ విద్యార్థి సిల్వర్ మెడల్ సాధించినట్లు కొత్తపేట బాలు రోన్నత పాఠశాల ప్రధా నోపా ధ్యాయిని కె.భారతి తెలిపారు. రేవేంద్రపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో అక్టోబర్ 24 నుంచి 26 వరకు నిర్వహించిన 69వ ఎస్జిఎఫ్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ అంతర జిల్లాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో తమ పాఠశాల పదవ తరగతి విద్యార్థి దమ్ము తేజ సిల్వర్ మెడల్ గెలుపొందినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం తమ పాఠశాలలో అభినందన సభ నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. అండర్ 17 క్యాటగిరిలో (88 కేజీల బాలుర విభాగం) తేజ అత్యుత్తమ ప్రతిభ కనపరచడంపట్ల పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు టి.ప్రసాదకుమారి, కొడాలి గోవర్ధన్ హర్షం వ్యక్తంచేశారు. తేజను పలువురు అభినందించారు.



పారిశ్రామిక వాడల్లో పర్యావరణం


అసోసియేషన్ అధ్యక్షులు సరికొండ రామరాజు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఇండస్ట్రీస్ పార్టనర్‌షిప్ డ్రైవ్‌లో భాగంగా ఎర్రబాలెం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో సోమవారం ఉదయం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఎర్రబాలెం ఇండస్ట్రియల్ పార్క్ అసోసియేషన్ అధ్యక్షులు సరికొండ రామరాజు మాట్లాడుతూ పారిశ్రామిక వాడలలో పర్యావరణం కాపాడేందుకు రాష్ట్ర వ్యాపితంగా ఎపిఐఐసి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం హర్షణీయం అన్నారు. అక్టోబర్, నవంబర్ నెలలలో జరిగే కార్యక్రమంలో భాగంగా ఎర్రబాలెం పారిశ్రామిక వాడలో అభివృద్ధి కార్యమాలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నవ్యంధ్రప్రదేశ్ ప్లాస్టిక్ మానుఫాక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.కోటేశ్వరరావు, ఎర్రబాలెం అసోసియేషన్ కార్యదర్శి సీతారామశర్మ, పారిశ్రామిక వేత్తలు రాధిక, బాలాజీ, రవీంద్ర, ఎపిఐఐసి బిల్ కలెక్టర్ దాస్ పాల్గొన్నారు.

328వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి : న్యాయంగా తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 328 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను నాయకులు కె.స్టీవెన్, షేక్ సుభాని, బి.అంకయ్య, తుపాకుల నాగేశ్వరావు, వై.సాంబశివరావు ప్రారంభించారు. దీక్షల్లో వై.రమాదేవి, ఈ. శరమ్మా వి.రిబ్కా, ఎం.శివకుమారి, టి.దుర్గా భవాని కూర్చున్నారు. కార్యక్రమంలో డి.నాగేశ్వరావు, ఎం.గురవయ్య, రమణమ్మ, సువర్ణ, ఇశ్రాయిల్, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలని సిపిఎం వినతి

ప్రజాశక్తి - కొల్లిపర : మండలంలోని గుడిబండి వారి పాలెం హౌసింగ్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం సిపిఎం తెనాలి రూరల్ కార్యదర్శి ములకా శివ సాంబిరెడ్డి డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. గుడి బండి వారి పాలెం హౌసింగ్ కాలనీలో అంతర్గత రహదారులు లేకపోవడం వర్షాకాలంలో బురదతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని ఇంటిలోవాడుకున్న నీరు మొత్తం రోడ్ల మీదకు వచ్చి మురుగునీరు దోమలతో అల్లాడుతు న్నామని పేర్కొన్నారు. అధికారులు స్పందించి సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సయ్యద్ రిహానా, తిరుపతమ్మ, దుర్గా భవాని, శ్రీలత, వెంకటలక్ష్మి, కాలనీవాసులు పాల్గొన్నారు.

తుపాను పట్ల అప్రమత్తంగా ఉండండి

పలు చోట్ల కంట్రోల్ రూములు ఏర్పాటు... అవసరమైతేనే బయటకు రండి : తహశీల్దార్లు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మొంథా తుపాను కారణంగా పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశాల మేరకు మాచర్ల తహశీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్ ఫోన్ నెం.8520882876 వినియోగించుకోవాలని తహశీల్దార్ కిరణ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చంద్రవంక ప్రభావిత ప్రాంతాలైన మాచర్ల నుండి జమ్మలమడక మడక గ్రామానికి వెళ్ళే మార్గంలో చంద్రవంక వాగు, లింగాపురం గ్రామం వద్ద, బొంబాయి బ్రిడ్జిదగ్గర, వినాయకుని గుట్ట, ఆజాద్ నగర్‌వద్ద పర్యవేక్షణ అధికారులను నియమించినట్లు తెలిపారు. తుపాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలకు మంగళవారం సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు.

ప్రజాశక్తి - క్రోసూరు

తీవ్రమైన మంథా తుపాన్ దృష్ట్యా విద్యార్థులను బయటకు పంపించవద్దని మండల విద్యాశాఖ అధికారులు జి.కృష్ణ. గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల పట్ల జాగ్రత్తత ఉండాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. తుపాను ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున, ప్రభావిత ప్రాంతాల్లోని పాఠశాలలకు మంగళవారమూ సెలవులు ప్రకటించారు. హాస్టళ్లలో ఉన్న విద్యార్థులను ప్రత్యేక ఉపాధ్యాయుల సమక్షంలో ఉంచామనీ, పిల్లలను తీసుకెళ్లడానికి తల్లిదండ్రులు వస్తే పంపిస్తామని తెలిపారు. విద్యార్థులు ప్రవహించే నీటిలోకి వెళ్ల కూడదని, చెట్ల కింద నిలబడకూడదని తెలిపారు. ఉరు ములు, మెరుపులు ఉన్నప్పుడు ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను వాడవద్దన్నారు. వరదలు వస్తున్న ప్పుడు వాగులు, వంకలు దాటకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు. ఏమైనా సందేహాలుంటేషేక్ అబ్దుల్ సత్తార్ సిఆర్పి 630705313, షేక్ సుభాని సిఆర్పి 8019929620 హెల్ప్‌లైన్ నెంబర్లు సంప్రదించాలని తెలిపారు.

ప్రజాశక్తి - నాదెండ్ల

మొంథా తుపాను నేపథ్యంలో మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ వైవిబి కుటుంబరావు విజ్ఞప్తి చేశారు. బిసి కాలనీలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకించి వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు తమకు అవసరమైన ఔషధాలు, ఆహార పదార్ధాలు ముందుగా సమకూర్చు కోవాలని సూచించారు. ప్రజలు నాలుగు రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులు, నీరు, ఇతర సామాగ్రిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు, సిబ్బంది 24గంటలు అందుబాటులో ఉండనున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో డిటి షేక్ సల్మాన్, ఎంపీడీవో స్వరూప రాణి, నాదెండ్ల పంచాయతీ కార్యదర్శి అంకయ్య, రెవిన్యూ సిబ్బంది, గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

తుపానును ఎదుర్కోవడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు పెదకూరపాడు తహశీల్దార్ ధనలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు కురుస్తాయని ముందస్తు సమాచారంతో గ్రామాల వారీగా టీములు ఏర్పాటు చేశామన్నారు. సమస్య వస్తే పంచాయితీ కార్యదర్శి, వీఆర్వో లేదా తహశీల్దార్ కార్యాలయంలో తెలియజేయాలని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

తుపాను సందర్భంగా అవసరమైన సహాయక చర్యలు చేయడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని అపార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య తెలిపారు. అవసరమైన వారు సమాచారాన్ని అందించాలన్నారు.

ప్రజాశక్తి - గురజాల

బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా గురజాల ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. మున్సిపల్ కమిషనర్ శివన్నారాయణ సచివాలయ సిబ్బంది గ్రామస్తుల సహకారంతో ప్రతి వీధి వీధికి తిరిగి ప్రజలను అప్రమత్తం చేశారు.అవసరం ఉంటే తప్ప ప్రజలు బయటకు రావద్దని తెలిపారు.



గర్భిణీలకు అన్న ప్రసాదం వితరణ

డొక్కా సీతమ్మ అన్న ప్రసాద వితరణ

ప్రజాశక్తి-సత్తెనపల్లి

డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ పథకం సోమవారం మధ్యాహ్నం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించారు. జనసేన పార్టీ నాయ కుడు అప్పాపురపు నరేంద్ర ఆధ్వర్యంలో దాత బాణావత్ రమణిబాయి జ్ఞాపకార్ధం కుమార్తె సునీతబాయి ఆర్థిక సాయంతో 100మంది నిరుపేద ఓపి రోగులకు ప్రత్యేకంగా గర్భిణీలకు, నిరుపేదల రోగుల సహాయకులకు ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎవరైనా ఆర్థిక సహకారం అందించాలనుకుంటే 9059447414 నంబర్ ద్వారా సంప్ర దించాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ గిరిరాజు, డాక్టర్ రమేష్ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ అన్న ప్రసాద వితరణ పేరుతో జనసేన నాయకులు అప్పాపురపు నరేంద్ర ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు.

దేశానికే ఆదర్శంగా ఆరోగ్యశ్రీ పథకం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యసేవలు అందించాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని వైసిపి పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు.సోమవారం వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ రాష్ట్ర చరిత్రలో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పేరు ఇప్పటికీ ప్రతి పేదవాడి గుండెల్లో ఉందన్నారు. వైసిపి 5 ఏళ్ల కాలంలో రూ.5లక్షలుగా ఉన్న పరిధి రూ 25 లక్షలకు పెంచారని 45.10 లక్షల మందికి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా చికిత్స అందించి రూ.1342 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఆసుపత్రులకు బిల్లులు చెల్లించకుండా ఆరోగ్య శ్రీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ప్రస్తుతం ప్రైవేట్ ఆస్పత్రులలో సిబ్బందికి జీతాలు చెల్లించలేక, వారిని తొలగించి సిబ్బందిని తగ్గించుకుంటున్నారని చెప్పారు. ఇప్పటికైనా ఆరోగ్యశ్రీ నెట్వర్క్, ఆసుపత్రుల సమాఖ్య ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని ఆరోగ్యశ్రీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

అదుపుతప్పి లారీ బోల్తా

డ్రైవర్, క్లినర్‌కు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - యడ్లపాడు

ఒంగోలు నుంచి అమరావతి వైపు చేపల దాణా లోడ్‌తో వెళుతున్న లారీఅదుపు తప్పి బోల్తా పడింది. సంఘటనలో డ్రైవర్, క్లీనర్ తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుఉన్న ఎడ్ల పాడు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. డ్రైవర్ అజాగ్రత్త వల్లే ఈ సంఘటన చోటు చేసుకుందని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా రోడ్డుపై పడిన దాణా బస్తాలను పక్కకు తీయించారు.

వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎద్దులదొడ్డి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సత్తెనపల్లి పట్టణానికి చెందిన ఎద్దులదొడ్డి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి నాయుడు నుంచి నియామకపు పత్రాలను అందుకున్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎద్దులదొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ వాల్మీకి బోయల సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేర్చేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన ఎద్దుల శ్రీనివాసరావుని పలువురు అభినందించారు.



పెదకూరపాడులో పత్తిపంటను పరిశీలిస్తున్న అధికారులు

పత్తి పంటను శాస్త్రవేత్తలు పరిశీలన

ప్రజాశక్తి - పెదకూరపాడు

పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ శ్రీ డాక్టర్ నగేష్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ పీవీ సత్యగోపాల్ కోరారు. సోమవారం మండలంలోని పెదకూరపాడులో పత్తి పొలాలను సందర్శించారు. అధిక వర్షాలు బారిన పడిన పత్తి పంటను కాపాడుకునేందుకు ఎకరాకు పొటాషియం నైట్రేట్ రెండు కిలోలు లేదా 19 19 19 కిలో చొప్పున , బోరాను ఎకరాకు 300 గ్రాములు చొప్పున పై పాటుగా పోషకాలు పిచికారి చేయాలని సూచించారు. పూత పిందె రాలకుండా ఎకరాకు 26 మిల్లీమీటర్ల ప్లానోఫిక్స్ పిచికారి చేసుకోవాలని సూచించారు. తెగుళ్ల ఆకుమచ్చ, బూజుతెగుళ్ళ, కాయకుల్లుడు తుప్పు తెగుళ్ల వ్యాప్తి చెందకుండా ఎకరాకు ఎర్గాన్ 250 మి. లీ లేదా ప్రోపీ కోనజోల్ 200 మి లీ హెక్సకోనజోలు 400 మిలీ లేదా కార్బండిజం ఒమాంకోజెబ్ 400 గ్రాములు పైపాటుగా పిచికారి చేసుకోవాలని సూచించారు. పైరు 90 రోజుల దశలో మూడోవిడత సిఫార్సు చేయబడిన యూరియా 50కిలోలు, పోటాష్ 25కిలోలు ఎద పెట్టుకో వాలని సూచించారు. సత్తెనపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు బిరవిబాబు, వ్యవసాయాధికారి క్రిష్ణయ్య, రైతు సేవ కేంద్ర సిబ్బంది అనూష, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలంలో నందిగామ, గుడిపూడి గ్రామాల్లో ప్రత్తి, వరి మిరప పంటలను శాస్త్రవేత్తల బృందం సోమవారం పరిశీలించారు.పల్నాడు జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. నగేష్ ప్రధాన శాస్త్రవేత్త, విస్తరణ డా. పీవీ సత్య గోపాల్ పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. తీసుకోవాల్సిన మెలకువలు గురించి వివరించారు. వరి పైరు చిరు పొట్ట దశలో ఉన్నట్లయితే ఎకరానికి 25 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్ ఎరువులను నీరు తీసివేసి పొలంలో చల్లుకోవాలి. మిరప పైరులో భూమిలో అధిక తేమ ఉన్నట్లయితే నత్రజని, ఇనుము పోషకాలు మొక్కకు అందక ఆకులు పసుపు లేదా తెలుపు వర్ణానికి మారిపోతాయి. దీని నివారణకు రెండుకిలోల మల్టీకే, 5గ్రా అన్నబేది, 2 గ్రా నిమ్మఉప్పు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. కార్యక్రమంలో సత్తెనపల్లి ఏడిఏ రవిబాబు, మండల వ్యవసాయాధికారి బి సుబ్బారెడ్డి, గ్రామ రైతులు, వ్యవసాయ విస్తరణాధికారి జె.యేసోబు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



వెంకటరెడ్డిని పరామర్శిస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

డాక్టర్ వెంకటరెడ్డికి పిన్నెల్లి పరామర్శ

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణానికి చెందిన డాక్టర్ ఎన్. పెద్ద వెంకటరెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా వైసిపి అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి డాక్టర్ వెంకటరెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైసిపి నాయకులు బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి ఉన్నారు.

ప్రైవేటీకరణపై ఉద్యమిస్తాం : వైసిపి

ప్రజాశక్తి - క్రోసూరు

మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణ యాన్ని వెనక్కి తీసుకునే వరకు వైసిపి పోరాడుతుందని, కలిసి వచ్చే రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులతో కలిసి ఉద్యమిస్తామని వైసిపి మండల అధ్య క్షుడు వెలది అప్పారావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు కోటిరెడ్డి అన్నారు. క్రోసూరు మండలం బయ్యవరం గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణలో భాగంగా విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు, ప్రజల మద్దతుతో రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహిస్తామని అన్నారు. కె.వెంకటరావు, కె.రామా రావు, శిరసానీ కసియా, కె.పుల్లారావు, కన్నారావు, ఇసాక్, గురునాధం, కన్నరావు, రాంబాబు, నరసింహ స్వామి, కోటిరెడ్డి, అప్పిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఐటి విభాగం అధ్యక్షులు పులిచర్ల అంజి రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రజల హక్కు, వ్యాపారం కాదు, దయచేసి ప్రైవేటీకరణ రద్దు చేసి పేద పిల్లలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నరసరావుపేట నియోజక వర్గం ఐటి వింగ్ అధ్యక్షులు నాగిరెడ్డి మరియు నియోజకవర్గ ఐటి వింగ్ సభ్యులు పాల్గొన్నారు.



పశువులను పరీక్షిస్తున్న వైద్యులు

ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం ఫణిదం గ్రామంలో సంగం డెయిరీ, ధూళిపాళ్ల వీరయ్య చౌదరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో ఉచిత పశు వైద్యశిబిరాన్ని సోమవారం గ్రామ మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, ఫణిదం పిఏసీఎస్ ఛైర్మన్ యర్రగుంట్ల వెంకటేశ్వరరావు ప్రారంభించారు. నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించడం పాడి రైతులకు ఉపయోగమని అన్నారు. జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ అధికారి సుధాకర్ మాట్లాడుతూ ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పెదమక్కెన పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. శిబిరంలో సత్తెనపల్లి ఏడీ అనీల్‌కుమార్, సంగం డెయిరీ పశు వైద్యులు ప్రసాద్, శివరామకృష్ణ, డైరెక్టర్ పి.శేషగిరికుమారి, కొమెరపూడి పశు వైద్యులు పుల్లారెడ్డి, ఫణిదం జె.వీ.ఓ. శ్రీనివాసరావు, నందిగామ జె.వి.ఓ. వరప్రసాద్, ఫణిదం సంగం డెయిరీ అధ్యక్షులు నిమ్మగడ్డమహేష్, డెయిరీ రెంటపాళ్ల బ్రాంచ్ మేనేజర్ గోపి, రూట్ సూపర్‌వైజర్ నరేష్, ఏఐ వర్కర్ మైనేని సురేష్, పాడి రైతులు పాల్గొన్నారు.



అన్న ప్రసాద వితరణ చేసిన వెంకటగాంధీ దంపతులు

భక్తులతో కిటకిటలాడిన కృష్ణానది తీరం

ప్రజాశక్తి - రెంటచింతల

కార్తీక మాసం సోమవారం కావడంతో కృష్ణానది ఒడ్డున సత్రశాలలోని శ్రీ గంగాభ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వేకువ జాము నుంచే భక్తుల రాక ప్రారంభమైంది. వేలాది మంది భక్తులు నదిలో స్నానాలాచరించి అమ్మవార్లకు అయిదు వత్తులతో దీపారాధన చేశారు. శివ కేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైన మాసం కావడంతో ఆలయ పూజారి శర్మ నేతృత్వంలో వివిధ రకాల పూజలు హోమాలు చేశారు. ట్రాన్స్ పోర్ట్ అధినేత గుంటుపల్లి వెంకట గాంధీ, మహేశ్వరీ దంపతులు సుమారు వేయి మందికి అన్న దానం చేశారు. ఎండోమెంట్ ఈవో గాదే రామిరెడ్డి, ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ జీవీ శివయ్య, మెంబర్లు, జెట్టిపాలెం టీడీపీ నేతలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ప్రజాశక్తి - అమరావతి

పంచారామ క్షేత్రమైన అమరావతి అమరేశ్వరుని దర్శనానికి సోమవారం సందర్శకులు భారీగా తరలి వచ్చారు. కార్తీకమాసం మొదటి ఆదివారం కావడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రికులతో సందడి వాతావరణం నెలకొంది. ప్రత్యేక అభిషేకాలు, దర్శనాలు, ఉచిత దర్శనాల ద్వారా అమరేశ్వరుని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఈవో రేఖ, సిఐ అచ్చయ్య ఏర్పాట్లను పర్యవేక్షించారు.







నల్లమడ వాగు కట్టమీద నివసిస్తున్న వారితో మాట్లాడుతున్న జేసీ శ్రీవాస్సవ, పత్తిపాడులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్ర అధికారుతో మాట్లాడుతున్న జేసీ, చినకాకానిలో పర్యటిస్తున్న అధికారులు

తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలి : జేసీ అశుతోష్ శ్రీవాత్సవ

ప్రజాశక్తి - పెదనందిపాడు

మొంథా తుపాను పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గుంటూరు జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ అన్నారు. సోమవారం పెదనందిపాడు మండలంలో వరద ప్రభావిత ప్రాంతాలను మండల అధికారులతో కలిసి పరిశీలించారు. నల్లమడ వాగు కట్టమీద నివసిస్తున్న కుటుంబాల వారిని వెంటనే పెదనందిపాడు ఎస్సీ హాస్టల్ కు తరలించి తుఫాను తగ్గుముఖం పట్టే వరకు అక్కడే వసతులు కల్పించాలని ఆదేశించారు. నల్లమడ వాగు పక్కనే ఉన్న పెదనందిపాడు ఆసుపత్రిలో కాన్పుకు దగ్గరగా ఉన్న గర్భిణీ స్త్రీలను గుంటూరు జిజిహెచ్‌కు తరలించాలని తెలిపారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండి మండలంలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని చెప్పారు . వారి వెంట ప్రత్తిపాడు సిఐ జి.శ్రీనివాసరావు, పెదనందిపాడు తహసిల్దార్ ఎస్ హేనా ప్రియ, ఎంపీడీవో స్వామి రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ షేక్ కరిముల్లా, ఏవో సుబ్రహ్మణ్యం మండల అధికారులు ఉన్నారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మొంథా తుపాను కారణంగా ప్రత్తిపాడులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను జెసి అశుతోష్ శ్రీవాస్తవ సోమవారం పరిశీలించారు. పునరావాస కేంద్రాలలో ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు బ్రిడ్జిలను పరిశీలించి నీళ్లు పోయే మార్గాలను సరిచేయాలని అధికారులకు సూచించారు. మండలంలో ఏఏ ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాలు అవసరమో అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాలలో ఉపాధ్యాయులు కచ్చితంగా ఉండాలన్నారు. మధ్యానం భోజనం వండే వారు అందుబాటులో ఉండాలని, ఏదైనా సెలవు ఉంటే విరమించి కోవాలని ఎంఈఓ రమాదేవికి సూచించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలు అందించాలని కోరారు. రైతులకు ప్రస్తుత పంటలు ఏఏ దశలో ఉన్నాయి, వాటికి ఎటువంటి నష్టాలు జరుగుతాయి అడిగి తెలుసుకున్నారు. రైతులు నష్టపోకుండా ఎటువంటి చర్యలు తీసుకుం టున్నారు. వారికి కావాల్సిన ఎరువులు ఏటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఈ సందర్భంలో కాల్వలు పొంగి గ్రామం లోకి నీరు చేరుతుంది అని కొన్ని కొన్ని కాల్వలు కూడా పూడిక తీయక పోవడం వలన మరి కొన్ని చిన్న తూములు వేయడం వలన పారుదల లేకుండా నీళ్ళు నిలబడుతుంది అని తెలపడం తో ఎంపీడీఓ శివపార్వతికి క్రేన్ మీ అధీనంలో ఉంచుకొని క్లియర్ చేయాలని సూచించారు. తహసీల్దార్ సుజాత కి ఎస్.ఎం.ఎస్ కాలేజ్ వద్ద వరద నీళ్ళు పొంగి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది అని దానిని కూడా పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ దినకర్, విఆర్ఓలు రఫీ, ప్రసన్న, కార్యదర్శి షేక్ ఖాజా సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రానున్న మొంథా తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో సోమవారం మంగళగిరి మండల అధికారులు ప్రజల్లో అప్రమత్తత చర్యలు చేపట్టారు. మండల తహశీల్దార్ & ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ దినేష్ రాఘవేంద్ర, మంగళగిరి గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ కలిసి చిన్న కాకాని గ్రామంలో దీన్ దయాల్ నగర్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు అక్కడి ప్రజలకు వాతావరణ పరిస్థితుల తీవ్రతను వివరించి, తుపాన్ ప్రభావం అధికమైతే సురక్షితంగా ఉండేందుకు పునరావాస కేంద్రంగా ఏర్పాటు చేసిన చినకాకాని హైస్కూల్‌కు వెళ్లాలని సూచించారు. గాలివానలు, భారీ వర్షాలు, విద్యుత్ లైన్ల సమీపంలో సంచరించవద్దని, పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. తుపాన్ సమయంలో అధికారులు, పోలీసు సిబ్బంది సమన్వయంతో అవసరమైన సహాయక చర్యలు చేపడతామని తహశీల్దార్ తెలిపారు.



మంగళగిరిలో పర్యటిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

మంగళగిరిలో పర్యటించిన కలెక్టర్

ప్రజాశక్తి మంగళగిరి

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మంగళగిరి పట్టణంలో సబ్ కలెక్టర్ సంజన సింహాతో కలిసి సోమవారం పర్యటించారు. మంగళగిరి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను తనిఖీ చేశారు. సంచార జీవనం సాగిస్తున్న వారిని, తాత్కాలిక గుడారాలు, ప్రమాదకరంగా ఉన్న నిర్మాణాలలో నివసిస్తున్న వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తామని చెప్పారు. పునరావాస కేంద్రాలలో ఆహారం, వసతి, మరుగుదొడ్ల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంగళగిరి పట్టణంలోని కొత్తపేటలో గతంలో కురిసిన భారీ వర్షాల వలన కొండ చరియలు విరిగి పడటంతో ఒకరు మృతి చెందారు. ఆ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తుఫాన్ వలన కురిసే వర్షాల వలన నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో కమిషనర్ అలీం బాషా, అడిషనల్ కమిషనర్ కె.శకుంతల, తహశీల్దార్ దినేష్ రాఘవేంద్ర, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

సిల్ట్ తీసివేత పనులు పరిశీలన

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో డ్రెయిన్లలో పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు పనులను మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు సోమవారం పరిశీలించారు. స్థానిక బోస్ రోడ్ సీతాంబ హొటల్ సెంటర్లోని మెయిన్ డ్రెయిన్‌లో పేరుకున్న వ్యర్థాలను పారిశుధ్య కార్మికులు తొలగించారు. వార్డులలో పర్యటించిన కమిషనర్ పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యర్థాలను కాలువలలో వేయరాదని చెప్పారు. కాలువలలో మేట వేసిన వ్యర్థాలతో వర్షం పడినప్పుడు మురుగు పారుదల మందగించి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. స్థానికులు, వ్యాపారులు సహకరించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పునరావాస కేంద్రాలను పరిశీలిస్తున్న కమిషనర్ అలీం బాషా

పునరావాస కేంద్రాలను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - మంగళగిరి

మొంథా తుపాన్ కారణంగా మండలంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను కమిషనర్ అలీం బాషా సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సోమ, మంగళ వారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు బలమైన గాలులు వీస్తాయన్న హెచ్చరికతో నగరపాలక సంస్థ, రెవెన్యూ, పోలీస్‌తో పాటు ఇతర శాఖల అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ఎనిమిది పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తుపాన్ ఏ విధంగా సంభవించినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. తుపాన్ తీవ్రతను బట్టి లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కమిషనర్ తెలిపారు.

ముందస్తు చర్యలు చేపట్టిన అధికారులు

ప్రజాశక్తి - చేబ్రోలు

మొంథా తుఫాన్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎంపీడీవో టి.ఊహారాణి, తహశీల్దార్ కె.శ్రీనివాస శర్మ ప్రజలకు పలు సూచనలు తెలియజేశారు. మండల ప్రత్యేక అధికారి ఎ.విజయలక్ష్మీ, జెడి ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌వారితో కలిసి సోమవారం పలు ప్రాంతాల్లో వారు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుపాన్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా మండల స్థాయి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. పల్లపు ప్రాంతాలు ముంపునకు గురి కాకుండా కాలువలు, చెరువు కట్టలను సాధ్యమైనంత వరకు పొంగి పొర్లకొండ ఉండే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యుత్, తాగునీరు, రవాణా సేవలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.



పర్యటిస్తున్న ఎంపీడీవో టి.ఊహారాణి, తహశీల్దార్ కె.శ్రీనివాస శర్మ

తుపాన్ ప్రభావానికి సంబంధించిన సమాచారాన్ని నేరుగా ప్రజలకు అందించటం ద్వారా ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో అవసరమైన చోట పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాలన్నారు. అధిక వర్షానికి దెబ్బతిన్న పూరిళ్లలో నివాసానికి సరిగా లేని కుటుంబ సభ్యులను పునరావాస కేంద్రాలకు తలిస్తున్నట్లు తెలిపారు.



ఈత నేర్చుకున్న అగ్నిమాపక సిబ్బంది

ప్రశంసా పత్రాల అందజేత

ప్రజాశక్తి- తాడేపల్లి

ఉండవల్లిలోని ఆక్వా డెవిల్స్ అసోసియేషన్ పరిధిలోని, నెలరోజులపాటు కృష్ణా నది లో ఈత నేర్చుకున్న 15 మంది అగ్నిమాపక శాఖ సిబ్బంది, అధునాతన పద్ధతిలోఈత శిక్షణ గుర్తు చేసుకున్న వారికి సోమవారం అగ్నిమాపక శాఖ డిజిపి వెంకట రమణ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడేందుకు మెలకు వలు తెలుసుకొని ముందుకు సాగాలని కోరారు. అగ్నిమాపక శాఖలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దుగ్గిరాల మండలంలో 17 పునరావాస కేంద్రాల ఏర్పాటు



ఇసుక బస్తాలు సిద్ధం చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

మొంథా తుఫాను ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం సమాయత్త మవుతుంది. మండల వ్యాప్తంగా 17 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి 2800 మందిని అక్కడికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. నవంబర్ నెలలో ఇచ్చే రేషన్ నది పరివాహక గ్రామాలైన పెద్ద కొండూరు, గొడవర్రు గ్రామాలకు తరలించినట్లు తహశీల్దార్ ఐ.సునీత తెలిపారు. పరిస్థితులను బట్టి అక్కడ నుండి అవసరమైన గ్రామాలకు తరలిస్తామన్నారు. నదీ పరివాహక ప్రాంతంలో మరియు కాలువలకు గళ్ళు పడితే అత్యవసరంగా తరలించేందుకు 2 వేల ఇసుక బస్తాలను జల వనరుల శాఖ మరియు డ్రైనేజీ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్నట్లు జల వనరుల శాఖ ఏఈ ఎల్.లక్ష్మీనారాయణ తెలిపారు. మండల వ్యాప్తంగా 70 ఎలక్ట్రికల్ పోల్స్‌ను, సిబ్బందిని సిద్ధంగా ఉంచినట్లు ట్రాన్స్‌కో ఏఈ గోపి తెలిపారు. పర్యటనలో పిహెచ్సి డాక్టర్ ఇజాస్ అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు. మార్క్‌ఫెడ్ జిల్లా డిఎం, మండల ప్రత్యేక అధికారి ట.నర్సింహారెడ్డి సోమవారం మండలంలోని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి స్థానిక చెన్నకేశవ నగర్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని మరియు లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపీడీవో ఈ శ్రీనివాసరావు, జవహర్‌లాల్ నెహ్రూ, ఏపిఎం జి.సురేష్, కుమార్ సర్పంచ్ బాణావత్ ఖుషి భాయ్ పాల్గొన్నారు. సహాయం కోసం మండల టిడిపి అధ్యక్షులు కేసంనేని శ్రీఅనిత ఫోన్ నెంబర్ 85 00 44 19 96, గండుకోటి యాదవ్ 7288954951, దేవరపల్లి చంటి 90 9976 30 66కు సంప్రదించాలన్నారు.

డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘం పరిధిలో పలు వార్డులలో సిమెంట్ డ్రైన్లు, రోడ్ల నిర్మాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ తాడిపోయిన రాధిక సోమవారం శంకుస్థాపన చేశారు. రూ.92.3 లక్షల అంచనాతో పట్టణం లోని 35, 36, 37వ వార్డులలో చేపట్టిన పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా వార్డు కౌన్సిలర్లు జి.శాయి, హరేరామ్, టి.బ్రహ్మేశ్వరరావు, డిఇఇ శ్రీనివాస రావు, ఎఇ ఆంజనేయరాజు, స్థానికులు టి.వెంకటరమణ రావు, రామ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న వడ్డేశ్వరం టిడిపి నాయకులు

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో అనారోగ్యంగో బాధపడుతున్న గుంపెన సాంబశివరావుకు స్థానిక టిడిపి నాయకులు సిఎం సహాయ నిధి చెక్కును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ సాంబశివరావు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిపారు. ప్రయివేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకునే స్తోమత లేక సీఎం సహాయనిధి కోసం అర్జీ పెట్టుకున్నారని తెలిపారు. స్పందించిన సిఎం చెక్కును అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ తనకు ఆర్థిక సాయం చేసిన ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు, తెలుగుదేశం నాయకులకు సాంబశివ రావు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనారావు, టిడిపి గ్రామ కార్యదర్శి మద్దినేని సుబ్రహ్మణ్యం, గుంపిన నాగేశ్వరరావు, జోరుగా దాసు, షేక్ ఇమాంస, పుసులూరు సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ విజయకు డైమండ్ స్టేటస్ అవార్డు



అంతర్జాతీయ కాంగ్రెస్‌లో పాల్గొన్న డాక్టర్ విజయ

ప్రజాశక్తి-గుంటూరు

ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ పి.విజయ అక్టోబర్ 22- 24 తేదీల్లో స్పెయిన్‌లోని బార్సిలోనా నగరంలో జరిగిన 17వ వరల్డ్ స్ట్రోక్ కాంగ్రెస్‌లో పాల్గొన్నారు. వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్, ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన జాయింట్ సెషన్ లో డాక్టర్ విజయ ఆహ్వానిత స్పీకర్‌గా పాల్గొని భారతదేశంలోని ప్రతి జిల్లాలో ఒక స్ట్రోక్ యూనిట్ ఏర్పాటు, సవాళ్లు, పరిష్కారాలు అనే అంశంపై ప్రసంగించారు.భారతదేశంలో పెరుగుతున్న పక్షవాత భారం – అత్యవసర వైద్య సదుపాయాలను బలోపేతం చేయాల్సిన తక్షణ అవసరం, పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా స్థాయిలో స్ట్రోక్ యూనిట్లు అభివృద్ధి చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ఎదురయ్యే అడ్డంకులు, వాటి పరిష్కారాలను వివరించారు. ఈ సందర్భంగా వరుసగా ఐదవ సంవత్సరం డాక్టర్ విజయ డైమండ్ స్టేటస్ అవార్డును అందుకున్నారు. పక్షవాత రోగులకు ఉత్తమ చికిత్సలు అందించినందుకుగాను వరల్డ్‌స్ట్రోక్ ఆర్గనైజేషన్ ఏంజెల్స్ ఇనీషియేటివ్ ద్వారా ఈ అవార్డు లభించింది.

శ్రీపవన్ స్కూల్ డైరెక్టర్ వెంకట్రావుకు అబ్దుల్ కలాం అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక లక్ష్మీ నగర్ లోని శ్రీపవన్ ఇంగ్లీషు మీడియం పాఠశాల డైరెక్టర్‌కు ఎం.వెంకట్రావుకు డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు అందు కున్నారు. గత 15 సంవత్సరాలుగా శివారు ప్రాంతంలో విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నందు కుగాను సామాజిక సేవలో భాగంగా కృషి చేస్తున్నం దుకుగాను అవార్డు లభించింది. ఈనెల 26న గుంటూరులో సదరన్ ప్రైవేటు లెక్చరర్స్, టీచర్స్, ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన కలాం జయంతి సభలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న వెంకట్రావు



కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు

కిట్స్‌లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఆపర్చునిటీస్ ఇన్ సైబర్ సెక్యూరిటీ అనే అంశంపై వారం రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం సోమవారం ఘనంగా ప్రారంభం అయ్యింది. కళాశాల చైర్మన్ కె.సుబ్బారావు, సెక్రెటరీ కె.శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సైబర్ సెక్యూరిటీన్ ప్రస్తుత యుగంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగం అని, ఈఎఫ్‌డిపి ద్వారా అధ్యాపకులు, విద్యార్థులు విద్యార్థులు భవిష్యత్ పరిశోధన దిశలను తెలుసుకోవచ్చన్నారు. లైఫాక్స్ టెక్నాలజీ సిఇఒ. గాయం భరత్ కార్యక్రమానికి రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించారు. కన్వీనర్‌గా డాక్టర్ జి.మురళి, కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.నాగేంద్రం పాల్గొన్నారు. సైబర్ సెక్యూరిటీ, మాల్వేర్ డిఫెన్స్, సోషల్ ఇంజనీరింగ్, వెబ్ ఎక్స్‌ప్లాయిటేషన్, భారతదేశంలో సైబర్ అవగాహన వంటి అంశాలు చర్చించటం జరుగుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా ఉచితంగా పాల్గొనే అవకాశం కూడా కల్పించటం జరుగుతుందన్నారు.


ధర్నా చేస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లోని రీజనల్ మేనేజర్ కార్యాలయం వద్ద ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కె.గంగాధరరావు ప్రసంగించారు. లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, గ్రాట్యుటీ వెంటనే చెల్లించాలని, హైయ్యర్ పెన్షన్ సమస్యలు పరిష్కరించాలని, 2013–17 ఆర్‌పిఎస్‌ను అనుసరించి నిజ వేతనాలపై హైయ్యర్ పెన్షన్ లెక్కలు కట్టి పెన్షన్, అరియర్లు చెల్లించాలని, హైయ్యర్ పెన్షన్ కోసం అర్జీలు పెట్టి డిడిలు కట్టడంలో మిస్ అయిన వారికి మరొక అవకాశం కల్పించాలని 1996 నుండి 2014 వరకు హైయ్యర్ పెన్షన్ కోసం ఆర్టీసీ ఎంప్లాయ్ జీతాలలో మినహాయించుకున్న సొమ్ము బర్సట్‌పూరా పిఎఫ్ నుండి తిరిగి ఇప్పించేందుకు ఆర్టీసీ యాజమాన్యం పూనుకోవాలన్నారు. ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు సామాజిక పెన్షన్లు, తెల్లరేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ సౌకర్యాలు కల్పించాలని తదితర సమస్యలపై వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో అనంతరం రీజనల్ మేనేజర్ కార్యాలయంలో అర్జీ వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలోఅధ్యక్షులు పి.శేషగిరిరావు, కార్యదర్శి బి.నాగేశ్వరరావు, కోశాధికారి బి.సాంబయ్య, ఉపాధ్యక్షులు కె.బుల్లియ, జె.నాంచారయ్య, డిపో ట్రెజరర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో 72 పునరావాస కేంద్రాలు

తుపాను ముందస్తు చర్యలపై అధికారులతో ఎమ్మెల్యే నసీర్, కమిషనర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

తుపాను ప్రభావంతో 3 రోజుల్లో తీవ్ర గాలులతో కూడిన భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నగరంలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. సోమవారం జీఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో తుఫాన్ ముందస్తు చర్యలపై గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ కార్యదర్శులతో నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. గుంటూరులో 72 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, వాటిలో 29 గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఉన్నాయని, ఇందులో 10వేల మందికి వసతి కల్పించటానికి వీలుంద న్నారు. పునరావాస కేంద్రాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలను తీసుకురావడంలో స్థానిక కార్పొరేటర్లు కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కార్యాచరణ ప్రణాళికాబద్ధంగా ఉందని, దీనిని క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. పునరావాస కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, ఆహారం, తాగునీరు అందించడం, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, గుంటూరు తూర్పు తహశీల్దార్ సుభాని, కార్పొరేటర్లు,అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే, కమిషనర్

ప్రజలు ఇబ్బంది పడకుండా మైక్రోప్లాన్ ప్రకారం చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

మొంథా తుపాను ప్రభావంతో గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఏప్రాంతమూ ముంపునకు గురై ప్రజలు ఇబ్బందులు పడకుండా మైక్రోప్లాన్ ప్రకారం చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. సోమవారం కమిషనర్ ఏటి అగ్రహారం, శాంతినగర్ ప్రాంతాల్లో పీకలవాగుని పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మొంథా తుపాను ప్రభావం సోమవారం నుండి నగరంపై ఉందని, భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కనుక మేజర్, అవుట్‌ఫాల్ డ్రైన్లలో పూడికతీత, ఆక్రమణల తొలగింపు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పీకలవాగు పరిసర ప్రాంతాల్లో వ్యర్థాలు వేయకుండా ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలన్నారు. డ్రైన్లలో తొలగించిన పూడికను ఎప్పటికప్పుడు అక్కడి నుండి తరలించాలని స్పష్టం చేశారు. డ్రైన్ల కల్వర్టుల వద్ద ఏర్పాటు చేసిన మెష్‌ల వద్ద వ్యర్థాలు నిలిస్తే తొలగించడానికి ప్రత్యేకంగా కార్మికులను కేటాయించాలని ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. పర్యటనలో ఈఈ కోటేశ్వరరావు, కార్పొరేటర్ అచ్చాల వెంకటరెడ్డి, పట్టణప్రణాళిక, ఇంజి నీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.


డ్రైన్లు పరిశీలిస్తున్న కమిషనర్

జీఎంసి కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్

57 డివిజన్లకూ నోడల్ అధికారులు

మొంథా తుపాను నేపథ్యంలో గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను కమిషనర్ సోమవారం పరిశీలించారు. తుపాను ప్రభావంతో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్లకు (0863 2345103), (9849908391) ఫోన్ చేయాలని సూచించారు. ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ 3 షిఫ్టులలో 24 గంటలు, రానున్న మూడు రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. 57 డివిజన్లకు 57 మంది నోడల్ అధికారులను ఏర్పాటు చేశామని, వారు క్షేత్ర స్థాయి అధికా రులను పర్యవేక్షణ చేస్తూ ఉంటారన్నారు. అదే విధంగా నగరంలో 12 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, ముందస్తు జాగ్రత్త చర్యలు కూడా తీసుకున్నామన్నారు. అంతేకాక నగరంలో ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్లు, పాత వృక్షాలను కూడా తొలగిస్తున్నామన్నారు. ప్రజలు పురాతన భవనాలలో ఉండవద్దని, నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలోకి రావాలని, అక్కడ అన్ని వసతులూ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, మేనేజర్ బాలాజీ బాషా, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞాన్ యూనివర్సిటీ ప్రోగ్రామ్స్‌కు ఎన్‌బీఏ టైర్-1 అక్రిడిటేషన్

ప్రజాశక్తి-గుంటూరు

దేశవ్యాప్తంగా ఉన్నత విద్యాసంస్థలకు జాతీయ స్థాయిలో నాణ్యత ప్రమాణాలను నిర్ధారించే నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బీఏ) నుంచి విజ్ఞాన్ యూనివర్సిటీలో అర్హత కలిగిన అన్ని ప్రోగ్రామ్స్‌కు టైర్–1 అక్రిడిటేషన్ లభించింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని యూనివర్సి టీలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వైస్‌చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ విజ్ఞాన్ యూనివర్సిటీ మొదటి నుంచి విద్యానాణ్యత, పరిశోధనలో ప్రతిభ, సామాజిక బాధ్యత ఈమూడు అంశాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. అర్హత కలిగిన అన్ని ప్రోగ్రామ్స్‌కు ఎన్‌బీఏ టైర్–1 అక్రిడిటేషన్ పొందడం ద్వారా విజ్ఞాన్ విద్య ప్రమాణాలకు, బోధనా నాణ్యతకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందన్నారు. ఇది మా విద్యార్థులు, అధ్యాపకులు, నిర్వాహకుల సమిష్టి కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ఎన్‌బీఏ తనిఖీ బృందం 2025 ఆగస్టు 29 నుంచి మూడ్రోజులపాటు విజ్ఞాన్ యూనివర్సిటీని సందర్శించిందని తెలిపారు. బోధనా విధానాలు, సిలబస్, టీచింగ్–లెర్నింగ్ ప్రాసెస్, ప్రాజెక్ట్–బేస్డ్ లెర్నింగ్, విద్యార్థుల పరిశోధనా పేపర్లు, ల్యాబ్ సదుపాయాలు, పరిశోధన ప్రాజెక్టులు, ప్లేస్‌మెంట్ అవకాశాలు, విద్యార్థుల అచీవ్‌మెంట్స్, హాస్టల్ వసతి, క్రీడా కార్యకలాపాలు వంటి అంశాలను విస్తృతంగా పరిశీలించిందన్నారు. ఈ అక్రిడిటేషన్ విజ్ఞాన్ యూనివర్సిటీని భారతదేశం లోని అత్యుత్తమ టెక్నికల్ ఇన్‌స్టిట్యూషన్‌ల సరసన నిలిపిందన్నారు. ఎన్‌బిఎ అక్రిడేషన్ వల్ల జాతీయ, అంతర్జా తీయ స్థాయిలో ర్యాంకింగ్స్‌లో విజ్ఞాన్ యూనివర్సిటీకి ప్రాధాన్యత పెరుగు తుందన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లా డుతూ విజ్ఞాన్ యూనివర్సిటీ ఎల్లప్పుడూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. టైర్–1 అక్రిడిటేషన్ సాధించడంలో కృషి చేసిన ఐక్యూఏసీ సిబ్బందిని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘనా కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.


మాట్లాడుతున్న వీసీ పి నాగభూషణం

వర్సిటీకి మూడ్రోజులపాటు సెలవులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి మూడు రోజులు సెలవులను మంజూరు చేస్తూ రిజిస్ట్రార్ రిజిస్ట్రార్ జి సింహాచలం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తుపాను కారణంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 27, 28, 29 తేదీలలో సెలవులు ప్రకటించినట్లు చెప్పారు. అన్ని కళాశాలలో ప్రిన్సిపల్స్, విభాగాధిపతులు, వార్డెన్లు, హెల్త్ సెంటర్, ఇంజనీరింగ్ విభాగాలు, లైబ్రరీ, రిజిస్ట్రార్ పేషీ, విసి పేషిలు యధావిధిగా పనిచేస్తాయని ప్రకటి ంచారు.

మొంథా తుపాన్ నేపథ్యంలో ముందస్తు చర్యలు

మొంథా తుఫాన్ తీవ్రంగా మారుతుందనే హెచ్చరికలతో వర్సిటీ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ మేరకు రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం ఆధ్వర్యంలో తుఫాన్ ఏ విధంగా సంభవించినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అన్ని శాఖల అధికారులు సూచించారు. ఈ నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల సౌకర్యార్థం పూర్తి భద్రత చర్యలు చేపట్టారు. అదనంగా భోజన వసతి తోపాటు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచారు. వసతి గృహాల చీఫ్ వార్డెన్ ప్రొఫెసర్ మల్లికార్జున పర్యవేక్షణలో అదనపు చీఫ్ వార్డెన్ డాక్టర్ డి శ్రీనివాసరావు, డిప్యూటీ వార్డెన్లు డాక్టర్ కే శశిధర్, డాక్టర్ ఎన్ బాబు, డాక్టర్ కె నాగరాజు, రెసిడెన్షియల్ వార్డెన్లు ఏర్పాట్లు చేపట్టారు

దూరవిద్య ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూర విద్యా కేంద్రం ఆధ్వర్యంలో గత జులై, ఆగస్టు నెలలో జరిగిన పీజీ పరీక్షల ఫలితాలను విడుదల చేశారు. ఎంఏ హిందీ, ఎం ఏ హిస్టరీ, 1, 2, 3, 4వ మరియు ఎంఎస్సీ ఫుడ్ అండ్ న్యూట్రిషన్ మొదటి సెమిస్టర్ల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. రీవాల్యుయేషన్ కొరకు నవంబర్ 10వ తేదీ లోపు ఒక్కొక్క పేపరుకు రూ. 960 చొప్పున చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ఫలితాలు విడుదలలో దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ ఆచార్య రామచంద్రన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డి కోదండపాణి, పి కృష్ణవేణి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.